




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 12 ఫిబ్రవరి 2026

పేజీలు 17


## మునిసిపల్, పంచాయతీ ఎన్నికల నగారా

### గెలుపే లక్ష్యంగా కూటమి నేతల ధీమా

### పూర్వ వైభవాన్ని సాధించుకుంటామని ప్రతిపక్షాల పట్టు

# రానున్నది ఎన్నికల సమరం




అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

మార్చి 9వ తేదీన మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఎన్నికలలో విజయమే లక్ష్యంగా తమ విజయ పరంపరను కొనసాగిస్తామని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇటు ప్రతిపక్ష పార్టీ నేతలు గతంలో జరిగిన ఎన్నికలలో 95% తాము పంచాయతీ లతోపాటు మున్సిపల్ ఎన్నికలలో తమ సత్తాను చాటామని అదే పంథను కొనసాగిస్తామంటూ వారు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గెలుపు పై ఎవరి ధీమా వారిది అనే తీరు కొనసాగుతోంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం నగరపాలక సంస్థతో పాటు గుంతకల్లు, తాడిపత్రి కళ్యాణదుర్గం, గుత్తి, రాయదుర్గం, ధర్మవరం, కదిరి హిందూపురం, మడకశిర నియోజకవర్గాలులో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. మిగతా అన్ని నియోజకవర్గాలలోను పంచాయతీ ఎన్నికల కీలకంగా మారనున్నాయి.

"ఈ నేపథ్యంలో మాయ మున్సిపాలిటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాడిపత్రి మినహా మిగతా అన్నిచోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో తన సత్తాను చాటుకుని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత హిందూపురం కళ్యాణదుర్గం కదిరి మున్సిపాలిటీలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 9వ తేదీన ఎన్నికల నిర్వహణకు సంబంధించి తేదీలను ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ఆయా ప్రధాన పార్టీలు తమ ఎన్నికల మిషన్ ప్రారంభించినట్లుగా పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నారు."

### గెలుపు పై ఎవరి ధీమా వారిదే..

గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆయా మున్సిపాలిటీలు అదేవిధంగా పంచాయతీలలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని తెలుగుదేశం పార్టీ నేతలు కనీసం ఎన్నికలను పూర్తిగా బహిష్కరించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా వ్యవహరించి విజయ దంకా మోగించిందని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అలవోకగా ఆయా ప్రధాన స్థానాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అప్పట్లో కైవసం చేసుకుంది.

3

---

## అనంత చరిత్రలో నిలిచిపోయేలా

# 15న మహాశివోత్సవం

- తొలిసారిగా 10800 శివలింగాలతో అభిషేకం, అరుణాచలేశ్వరుని కళ్యాణం
- భక్తుల నుంచి అధిక స్పందన వస్తుండటంతో మరో ఐదువేల శివలింగాలు అదనంగా తెప్పిస్తున్నాం
- ఎంత మంది భక్తులు తరలివచ్చినా.. అభిషేకం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం
- మహాశివోత్సవంకు తరలివచ్చే భక్తాదులు ముఖ్యమైన సూచనలు పాటించాలి
- ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మినరసింహులు

అనంతపురము మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా చరిత్రలో ఎన్నడు లేని విధంగా జిల్లా ప్రజలు ఆరోగ్యంగా. సుభిక్షంగా ఉండాలనే మహాసంకల్పంతో.. ఈనెల 15న జిల్లా కేంద్రంలో మహాశివోత్సవంను కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మిప్రసాద్ మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. మహాశివోత్సవంలో భాగంగా జిల్లాలో తొలిసారిగా 10800 శివలింగాల అభిషేకం,

02

---

## ఇసుక అక్రమ రవాణాను

# అరికడతాం..!

### రౌడీ షీటర్ల ఆటలు సాగవు

### బైండోవర్లను కఠినతరం చేస్తాం..

### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి



**ఇసుక అక్రమ రవాణాను అరికడతామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన పరిగి స్టేషన్ కు విచ్చేసి కర్ణాటక సరిహద్దు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాల్సిన తరుణంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఐ రాఘువన్, ఎస్సై రంగడు యాదవ్ తో కలిసి చర్చించారు**

పరిగి మేజర్ న్యూస్:

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో పరిగి మండలంలోని పైడేటి, శ్రీరంగ రాజుపల్లి గ్రామాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అయితే ప్రభుత్వం స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తోందని అయితే కొంతమంది ఆ వెసులుబాటును అలుసుగా చేసుకుని కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీనిపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కట్టడి చేస్తామన్నారు. ఇటీవల పరిగి ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తద్వారా ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఏ విధమైన ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయో విశ్లేషిస్తున్నామన్నారు.

03

---




# అనంతలో నయా దందా..

### ఫ్రాంచైజీ పేరుతో కార్యాలయం ఏర్పాటు

**నగరం నడిబొడ్డున వ్యవహారం**

**నేడే జిల్లా మెడ్ మోసం ప్రారంభం**

అనంతలో నయా దందాకు శ్రీకారం చుడుతున్నారు.

04

# అనంత చరిత్రలో నిలిచిపోయేలా 15న మహాశివోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

అరుణాచలేశ్వరుని కళ్యాణంను నిర్వహించడం జరుగుతుందని, ఈ అపూర్వ ఘట్టాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికే మహాశివోత్సవంకు తరలివచ్చే భక్తులకు పాస్‌ల పంపిణి పూర్తయిందని, భక్తుల నుంచి స్పందన చూశాక.. అనుకున్న దాని కంటే..మరో ఐదు వేల శివలింగాలను అదనంగా తెప్పిస్తున్నామని తెలిపారు. మహాశివోత్సవంకు ఎంత మంది భక్తులు తరలివచ్చినా..ప్రతి ఒక్కరు కనీసం గ్లాస్ పాలతో అయినా శివుడికి అభిషేకం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని లక్ష్మి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చే భక్తులు తప్పనిసరిగా ముఖ్య సూచనలు పాటించాలని ఆయన తెలిపారు.

### మహాశివోత్సంకు తరలివచ్చే భక్తాదులకు ముఖ్య సూచనలు

మహాశివోత్సవంకు వచ్చే భక్తులు తప్పనిసరిగా సాయంత్రం 5 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాని డైరెక్టర్ చల్లా లక్ష్మిప్రసాద్ తెలిపారు. ఒక్క పాస్ మీద ఇద్దరికి మాత్రమే అనుమతిస్తారని, భక్తులు వాలంటీర్ల సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా అరుణాచలేశ్వర కళ్యాణం నిర్వహిస్తున్ననందున.. అభిషేకంలో పాల్గొన్న భక్తాదులందరు.. కళ్యాణంను తిలకించి..తరలించాలని ఆయన సూచించారు. కళ్యాణం అనంతరం అరుణాచలంలో జరిగినట్లుగా..ఏక హారతి, నక్షత్రహారతి, నంది హారతి లాంటి అనేక హారతులతో 30 నిముషాల పాటు మహా మంగళహారతి కార్యక్రమం ఉంటుందందని, మహాశివరాత్రి రోజు ఈ హారతిని దర్శించుకోవడం శుభకరమన్నారు. అభిషేకంకు కావాల్సిన పూజా ద్రవ్యాలు ఉచితంగా అందిస్తామని, భక్తులు ఎవరూ ..ఏవి తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు. భార్యభర్తలు కలసి ఒకే భాణ లింగానికి అభిషేకం చేయాలని..కావున ఇద్దరికి కలిపి ఒకే కిట్ ఇవ్వబడుతుందన్నారు.ఒంటరిగా వచ్చే వారు కూడా..అభిషేకం చేసుకోవచ్చునని తెలిపారు. భక్తులు 16 వేల మంది కన్నా ఎక్కువ వస్తే.. వారు ..సాముహికంగా అభిషేకం చేసే ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మిప్రసాద్ తెలిపారు. భక్తులకు సంఖ్యకు తగ్గట్టుగా అల్పా హారం, త్రాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు ఎవరూ తోపులాట, తొక్కిసలాట లేకుండా క్రమశిక్షణతో మహాశివోత్సవంలో పాల్గొనాలని సూచించారు. పార్కింగ్ స్థలం తక్కువగా ఉందని.. కార్యక్రమానికి తరలివచ్చే భక్తులు..నడిచి లేదా.. టూవీలర్స్‌పైన రావాలని... తప్పనిసరి అయితేనే కారులో రావాలని చల్లా లక్ష్మిప్రసాద్ తెలిపారు. భక్తులు మహాశివో త్సవంకు తరలివచ్చి... మహాభక్త పారవశ్యంతో పులకించి..తరించాలని ఆయన కోరారు.

## ఘంటసాలకు ఘన నివాళులు అర్పించిన ఆచార్య సుధాకర్ బాబు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అమర గాయకులు, గాన గంధర్వుడు ఘంటసాల వర్ధంతి సందర్భంగా బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో వెలసిన ఘంటసాల విగ్రహానికి గులాబీ మాలలతో పుష్పమాలం కరణతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ పర్యావరణ ప్రాధికార ప్రభావ సంస్థ -కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ పర్యావరణ శాస్త్రవేత్తలు ఆచార్య డాక్టర్ సుధాకర్ బాబు, యస్ కె యు మాజీ రిజిస్ట్రార్, గాయకుడు, ఆచార్య విజయ, సభ్యులు సత్యనారాయణ చౌదరి, ఘంటసాల అభిమానులు తిరుపతి రెడ్డి, ఇతర అధికారులు విజయవాడ లో ఘంటసాల కి పుష్పమాలలతో నివాళులు అర్పించారు. తెలుగు బాషకు వరం ఘంటసాల స్వరం -ఘంటసాల కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. నివాళి కార్యక్రమం ముందు విజయవాడ కనకదుర్గ మాతను దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. తెలుగు జాతి గర్వించదగ్గ గాయకుడు ఘంటసాల అని తెలియజేసారు. నివాళి సందర్భంగా ఆచార్య సుధాకర్‌బాబు కస్తూరి తిలకం భక్తి గీతాన్ని ఆలపించారు.

### సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న పీ టీ ఐ లకు ఎంటిఎస్ వర్తింపజేసి ఏపీ మోడల్ హై స్కూల్ పీ ఈ టీ లతో సమాన వేతనం ఇవ్వాలి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఫిజికల్ ఎద్యుకేషనల్ టీచర్స్ అసోసియేషన్ చెందిన పీ ఈ టీ లు బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులకుర్తి పాఠశాల కి విచ్చేసిన పీడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి గారికి అనంతపురం ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాసులుకి పీ ఈ టీ లు వారి సమస్యల పట్ల వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 2012 నుంచి సమగ్ర శిక్ష విభాగంలో ఉన్నత పాఠశాలల నందు పి టి ఐ లు కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు వారికి ప్రస్తుతం17470 మాత్రమే వేతనమిస్తున్నారని, కేజీబీవీ పిటిఐ లకు మాత్రమే 27800 ఏపీ మోడల్ హై స్కూల్ 44500 , ఇస్తున్నారని మేము కూడా వారిలాగే 2012 నుంచి రెండు పూటలా పూర్తిస్థాయిలో ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నామని, ఏపీ మోడల్ హై స్కూల్ పిటిఏలకు ఇచ్చే గౌరవ వేతనం 44500 మాకు కూడా ఇచ్చి మా పి టి ఐ లకు న్యాయం చేయాలని. 2026 డీఎస్సీలో సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న పీటీఐ లకు డీఎస్సీ నందు వెయిటేజ్ ఇవ్వాలని, పిటిఐ లందరికీ ఎంటీఎస్ మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని పలు డిమాండ్లతో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మండల విద్యాధికారి ఎంఈఓ వేణుగోపాల్ గారు స్ స్ ఏ పీ ఈ టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ హనుమంత రాయుడు, పీ ఈ టీ. లు, అశోక్ హేమంత్ రాజు సురేష్ సిద్దయ్య పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## కొడవలితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్..



కుందుర్పి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వడ్డె పాలెం గ్రామంలో భూతగాదా విషయంలో వడ్డెపాలెం గ్రామానికి చెందిన పాలక్క గారి చిన్నఈరన్నపై ఆదివారం దాడికి పాల్పడి పరారీలో ఉన్న సన్నఈరప్ప గారి ఈరన్నను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు ఎస్సై మహేష్ పత్రికలకు తెలియజేశారు.భూతగాదా విషయంలో పాలక్క గారి చిన్న ఈరన్నపై కొడవలితో దాడి చేసినట్లు పాలక్క గారి చిన్న ఈరన్న అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## లారీ, ద్విచక్రవాహనం ఢీ.. ఇద్దరికి గాయాలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల పరధిలోని ఉద్దేహాళ్ గ్రామ సమీపంలోని కళ్యాణదుర్గం, బళ్లారి ప్రధాన రహదారిపై లారీ, ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు అయినా సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకోంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండల పరధిలోని కొళగానహళ్లి గ్రామానికి చెందిన ఉమేష్, శింగానహళ్లి గ్రామానికి చెందిన సురేష్ ఇద్దరు ఒకే ద్విచక్రవాహనంలో బొమ్మనహాళ్ వైపు నుండి ఉద్దేహాళ్ వైపు వస్తుండగా బళ్లారి వైపు వెళ్తున లారీ ఢీకొంది. దీంతో ఉమేష్, సురేష్ కు తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానికులు అంబులెన్స్ లో బళ్లారి అసుపత్రికి తరలించారు. సమాచారం తెలసుకొన్న ఎస్ఐ నబీరసూల్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దక్షిణ కోస్తా రైల్వేజోన్ కు గ్రూప్-బి గెజిటెడ్ అధికారులు కావలేను...!

**ఆప్షన్ దరఖాస్తులను హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా మార్చి 02 ఆఖరు...**


గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో పనిచేసేందుకు గ్రూప్-బి గెజిటెడ్ అధికారుల నుండి సంబంధిత ఉన్నతాధికారులు ఆప్షన్ దరఖాస్తులను ఆహ్వానిస్తు ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బంది నుండి దరఖాస్తులను పిలిచిన అధికారులు, తాజాగా జోనల్ ప్రధాన కేంద్రంలోని అన్ని విభాగాలలో,డివిజన్ లలో పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు తమ తమ ఆప్షన్ దరఖాస్తులను హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా మార్చి 02 లోపు తమ దరఖాస్తుల ఆప్షన్స్ ను నమోదు చేసుకోవలసిందిగా సదరు అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.ఈమేరకు అన్నిజోనల్ రైల్వేలు, ప్రొడక్షన్ యూనిట్లు తమ పరిధిలోని గ్రూప్-బి గెజిటెడ్ అధికారులకు సమాచారం అందించి, నిర్ణీత గడువులోపు తమ తమ ఆప్షన్లు నమోదు అయ్యేలా తగుచర్యలు తీసుకోవాలని వారు తమ ఆదేశించాల్లో స్పష్టం చేశారు.

## పాఠశాల అభివృద్ధికి బిఎస్ఎఫ్ జవాన్ సోమ్లా నాయక్ సాయం



శెట్టూరు, మేజర్ న్యూస్ : సరిహద్దులో శత్రువుల నుంచి దేశాన్ని కాపాడుతూనే, తన పుట్టిన ఊరిలోని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చారు మాకొడికి గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ సోమ్లా నాయక్. ప్రస్తుతం మిజోరం రాష్ట్రంలో దేశ రక్షణ విధుల్లో నిమగ్నమై ఉన్న సోమ్లా నాయక్, తన గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందించారు. పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని ఫోన్ పే ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి అందజేశారు. వేల మైళ్ల దూరంలో కఠినమైన వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, తన ఊరి పిల్లలు మంచి వసతులతో చదువుకోవాలనే ఆయన తపన అందరినీ కదిలిస్తోంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మరియు మాకొడికి గ్రామస్థులు సోమ్లానాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ఆయన దేశ సేవ మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రిటైర్డ్ డిప్యూటీ డీఈవో మల్లారెడ్డికి ఘన సన్మానం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల ఎంఈఓ, గుత్తి డిప్యూటీ డీఈవోగా ఇటీవల పదవీ విరమణ చేసిన పాటిల్ మల్లారెడ్డి కి బెలుగుప్ప ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకట ప్రసాద్, సరిత మాట్లాడుతూ పాటిల్ మల్లారెడ్డి ముక్కుసూటితనం నిజాయితీ అంకితభావం కృషి పట్టుదలతో అందరి మన్ననలు పొందారని ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో రాణించాలని కోరారు. బెలుగుప్ప ఉన్నత పాఠశాలకు ఎంతో సహాయ సహకారాలు అందించారని పదవీ విరమణ తర్వాత కూడా ఆ సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు. మల్లారెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ధర్మవరం రైల్వే స్టేషన్‌లో సాంకేతిక పనులు...

**గుంతకల్లు-హిందూపురం డెమో పాసింజర్ రద్దు...**

**బెంగళూరు-అనంతపురం మెమో రైలు పాక్షిక రద్దు..**

గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని ధర్మవరం రైల్వే స్టేషన్ లో మూడో రైలు మార్గం అనుసంధాన పనులు ఈనెల 12 నుండి 22 వరకు జరుగనున్నాయి. దీంతో గుంతకల్లు- హిందూపురం మధ్య తిరిగే నంబర్ 77213 డెమో రైలు సర్వీసును ఈనెల 16 నుండి 22 వరకు రద్దుచేశారు. తిరుగు ప్రయాణంలో హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్ళే నంబర్ 77214 డెమో రైలును ఈనెల 17 నుండి 23 వరకు రద్దు చేశారు. అలాగే బెంగళూరు- అనంతపురము- బెంగళూరు మధ్య తిరిగే నంబర్ 66559/60 మెమో రైలు సర్వీసులను ఈనెల 17 నుండి 22 వరకు సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)- అనంతపురం మధ్య పాక్షికంగా రద్దుచేశారు. దీంతో ప్రయాణికుల సౌకర్యార్థం ఈరైలు సర్వీసులు బెంగళూరు- సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయి.

## కళింగర పంట పెట్టుబడికి రూ.3లక్షలు ఖర్చు

**వచ్చిన దిగుబడి రూ.1లక్ష మాత్రమే**





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు పి. కేశన్నకు తనుకున్న 2.70 ఎకరాల పొలంలో కళంగర పంట పెట్టడం జరిగిందని, పంటకు ఎకరాకు 1.20 లక్షల ప్రకారం 2.70 ఎకరాలకు దాదాపు 3 లక్షల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, కళంగర రేటు బాగున్న దిగుబడి మాత్రం అంతంత మాత్రమే వచ్చిందని, వచ్చిన పంట అమ్మితే లక్ష రూపాయలు మాత్రమే వచ్చిందని, పెట్టుబడి లోనే రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారులు మా మీద దయవుంచి ప్రభుత్వం నుంచి పంట నష్టం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు వేడుకోవడం జరిగింది.

## బెలుగుప్ప ఎంఈఓ 1 గా గోవిందరాజులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల ఎంఈఓ (1) గా పి గోవిందరాజులు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. పి గోవిందరాజులు కళ్యాణదుర్గం కరణంచిక్కప్ప ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ (ఎఫ్ ఏ సి) పూర్తి అధనం బాధ్యత గా (ఎంఈఓ 1) బెలుగుప్ప మండలానికి రావడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన పి. గోవిందరాజులకు మండల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పూలు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ (డిప్యూటీ డిఇఓ) మల్లారెడ్డి, ఎంఈఓ2 హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ఉన్నా తీరు మారని పరిస్థితి, కొనసాగుతున్న బాల్యవివాహాలు

### ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గోల్ల గ్రామంలో ని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ,టెక్నాలజీ పెరుగుతున్న గ్రామీణ, పట్టణ పేద వర్గాల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. చట్టపరంగా నిషేధం ఉన్నప్పటికీ అవగాహన లోపం, పేదరికం, సామాజిక ఒత్తులు కారణంగా చిన్నారుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని ప్రోభిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ స్పష్టం చేస్తుంది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో గుప్తంగా పెళ్లిళ్లు జరగడం అధికారులను ఆందోళనకు గుర్తు చేస్తుంది. అధికారుల ప్రకారం బాల్యవాలు విద్య విరమణకు, ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా మారుతున్నాయి. వైద్య నిపుణుల ప్రకారం టీనేజ్ గర్భధారణ వల్ల రక్తహీనత, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, ప్రసవం సమయంలో అనే ఆరోగ్య సమస్యలు, డిప్రెషన్, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు పెరుగుతాయి. చిన్నతనంలో తల్లితనం స్వీకరించడం వల్ల శారీరక మానసిక సమస్యలు అధికమవుతాయి. బాల్యవివాహాలు టీనేజ్ గర్భధారణ సమస్యలను అరికట్టాలంటే కుటుంబాలు పాఠశాలలు గ్రామ పెద్దలు స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. బాలికల విద్య ఆరోగ్యం స్వప్నాల పరిరక్షణకు సమాజం బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రిహాన, అంగన్వాడి కార్యకర్తలు మాధవి, వసంత, భారతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఇసుక అక్రమ రవాణాను అరికడతాం

▸▸ మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా కొంతమంది యువకులు వీలింగ్ చేసుకుంటూ హై స్పీడ్ తో ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా సున్నితమైన కుటుంబ తగాదాలను పరిష్కరించేందుకు ఐసిడిఎస్, న్యాయాధికారి తదితర ప్రత్యేకమైన బృందం ఏర్పాటు చేసేలా కలెక్టర్ తో చర్చలు జరుపుతున్నామని, తద్వారా బాధితులకు కౌన్సిలింగ్ ఇచ్చేలా ప్రతి డివిజన్లో ఒక బృందాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.రౌడీలు, గుండాలు, రౌడీషీటర్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు బైండోవర్ కేసులను బలోపేతం చేస్తున్నామన్నారు. గతంలో బైండోవర్ కేసుల్లో నామమాత్రపు చర్యలు ఉండేవని అయితే ప్రస్తుతం బైండవర్ కేసులకు స్థానిక తహసీల్దార్ పర్యవేక్షణ లో భారీ గా జరిమానాలు విధించేలా, తద్వారా క్రైమ్ రేట్ తగ్గించేలా చూస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న సమస్యాత్మక రౌడీ షీటర్ల పై పిడి యాక్ట్ కేసులు కట్టడానికి సిద్ధమవుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తే హిందూపురంలో కావడి నాగేంద్ర అనే రౌడీషీటర్ పై ఏ విధంగా ఫైరింగ్ జరిగిందో గమనించుకోవాలని అసాంఘిక శక్తులు, సంఘ వ్యతిరేక శక్తులకు ఎస్పీ తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.

# రానున్నది ఎన్నికల సమరం

▸▸ మొదటి పేజీ తరువాయి

తాడిపత్రి మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ తన సత్తాను చాటి అధికార పీఠాన్ని దక్కించుకుంది. అక్కడ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్వల్ప ఆదిత్యతో వెనుకంజలో నిలబడింది. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆయా ప్రధాన నగరాల పట్టణాలలో కూటమి నేతల బలమైన అభ్యర్థిత్వాన్ని నిలబెట్టి ఎన్నికలలో తమ సత్తాను చాటుకోవాలని పెద్ద ఎత్తున కూటమినేతలు తమ ఎన్నికల మిషన్ ను ముందుకు తీసుకు వెళుతున్నారు.

ఇందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి రాష్ట్రంలోని ప్రజలను పూర్తిగా మభ్యపెట్టే ధోరణితో వ్యవహరిస్తుందని ఆయా నియోజకవర్గాలు మున్సిపాలిటీలు పంచాయతీలకు సంబంధించి నిధులను కేటాయించడం అభివృద్ధి పనులను చేపట్టడంలో పూర్తిగా వెనుకబడిందని దానినే తమ ఎన్నికల ప్రధాన అజెండాగా తీసుకొని ప్రజలలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నామని వారు స్పష్టం చేస్తున్నారు. దీనికోసం కూటమి ప్రభుత్వ నేతలను ఎదుర్కొనేందుకు బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే పార్టీని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా కొత్త నాయకత్వానికి శ్రీకారం చుట్టారు. దీంతో రానున్న ఎన్నికలలో ఎలాంటి పరిస్థితులలోనూ గట్టి పోటీని అందించేందుకు ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కాలు దువ్వుతున్నారు.

సమరం ఏదైనా తాము సిద్ధమేనంటూ ఇటు కూటమి ప్రభుత్వ నేతలు అటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నేతలు బలమైన నాయకత్వాలను పోటీలో నిలబెట్టేందుకు కార్య చరణను సిద్ధం చేస్తున్నారు. వీటికోసం బలాబలాలపై ఇప్పటికే ప్రధాన చర్చా కొనసాగుతోంది. అయితే కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న ఆయా పార్టీలకు చెందిన నేతలకు రాష్ట్రస్థాయి ప్రత్యేక పదవులు కట్టబెట్టిన నేపథ్యంలో ద్వితీయ శ్రేణి నాయకులను ఆయా పదవులను అందించేందుకు పెద్ద ఎత్తున ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. వారికి ధీటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా బలమైన ప్రతిపక్ష పార్టీ హోదాను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ముందున్న నాయకత్వాన్ని ప్రేరేపించి ఎన్నికలలో విజయం సాధించాలని పెద్ద ఎత్తున కృషి చేస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి ఆయా పార్టీలు ఎన్నికలలో విజయమే లక్ష్యంగా కత్తులు దూసుకుంటున్నారు.

# సైన్స్ లో మెరిసిన మూడో తరగతి దేవాన్ష్

**ఎమ్మెల్యే గంట శ్రీనివాస్ రావ్, హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా యంగ్ జీనియస్ అవార్డు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సైన్స్ పాఠ్యాంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేవాన్ష్ ప్రతిష్టాత్మకమైన యంగ్ జీనియస్ అవార్డును అందుకోవడం అభినందనీయమని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ నాగరత్న, హెచ్.ఎం రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీత దేవాన్ష్ ను పాఠశాల యాజమాన్యం బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరాస్పాండెంట్ నాగరత్న మాట్లాడుతూ స్థానిక వివేకానంద పాఠశాలల మూడో తరగతి చదివే దేవాన్ష్ సర్ సివి రామన్ సైన్స్ పాఠ్యాంశాలకు సంబంధించి అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి ప్రతిభకు గుర్తుగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు, హీరో శ్రీకాంత్ దేవాన్ష్ ను ప్రతిష్టాత్మకమైన యంగ్ జీనియస్ అవార్డు అందించి అభినందించినట్లు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు మారుతి, యమున తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తనయుడు దేవాన్ష్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే విజ్ఞానంపై లోతైన అవగాహన చూపిస్తూ ఇంతటి ఘనత సాధించడం గొప్ప విషయమని కరస్పాండెంట్ నాగరత్న, హెచ్ఎం రవీందర్ రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశిష్ట సంఖ్య నమోదుపై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాల నుంచి ప్రయోజనం చేకూరాలంటే ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. మండలంలోని పాల్తూరు గ్రామంలో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు యొక్క ప్రాధాన్యతను వివరించారు. పీ.ఎం కిసాన్ పథకం తో పాటు ప్రభుత్వం రైతులకు అందించే ప్రతి వ్యవసాయ పథకాన్ని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు అనుసంధానం చేస్తారని గుర్తు చేశారు. అదేవిధంగా ఏపీ ఏఐఎంఎస్ 2.0 ఆప్ నందు రైతు ఆధార్ నెంబర్ తో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులే స్వయంగా వారి వారి పొలాల్లో ఈ పంట నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని అవగాహన కల్పించారు. ఊబరైజేషన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఆధార్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకుంటే మనకు దగ్గర గ్రామాల్లో ఉన్న డ్రోన్ సర్వీస్ కేంద్రం ద్వారా మన పొలాల్లో పురుగు మందులు పిచికారి చేసుకోవడానికి ప్రభుత్వం ఒక యాప్ ను తీసుకొచ్చిందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది కొల్లాయి నాయక్, రైతులు రామాంజనేయులు, ముత్యాలు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : నిరుపేదల కోసం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు టిడిపి గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదవారికి ఉపయోగపడే ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందనీ, గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో వయసు పరిమితి లేకుండా కంటి పరీక్షలు చేయడం జరుగుతుందనీ తెలిపారు. దీనితోపాటు కంటి ఆపరేషన్ కి వెళ్లే వారికి బీపీ షుగర్ గుండె సంబంధించిన ఐ జి ఎస్ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆపరేషన్లు చేసుకున్న వారికి ఐ డ్రాప్స్, కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వబడతాయనీ తెలియజేశారు. కంటిలో పొర, చూపు మసక, కంటినొప్పి, నీళ్లు రావడం, చూపు తగ్గడం వంటి అన్ని రకాల కంటి సమస్యలను ఉచితంగా పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమనే వారినీ ఇంటి నుండి బస్సు ద్వారా బళ్లారి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలినడక భక్తులకు దుర్గం వాసుల అన్నసంతర్పణ



రాయదుర్గం, మేజర్ న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా నంద్యాల జిల్లాలో ద్వాదశ జ్యోతిర్లింగంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంభ దేవి సమేత శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి కాలినడకన వెళుతున్న శివమాలాధారులు మరియు భక్తుల కు రాయదుర్గం వాసులైన ఆర్.టీ. లక్ష్మీకాంతారెడ్డి మిత్ర బృందం బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు అన్నసంతర్పణ గావించారు. ఈ సందర్భంగా ఆర్టీ కాంతారెడ్డి మాట్లాడుతూ తొలిరోజున 8వేల మందికి పైగా అన్న సంతర్పణ చేసినట్లు తెలిపారు. ఇంకను మూడురోజుల పాటు అన్నసం తర్పణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం జడ్పీటీసీ మల్లికార్జున, యోగానందగౌడ, మధుసూదన్ రెడ్డి, వెంకటేశులు యాదవ్, హనుమేష్, కొండాపురం రామన్న యాదవ్, వీరాపురం తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

# వ్యవసాయానికి అనుబంధం పాడి పరిశ్రమ.



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను ప్రతి రైతు ఏర్పాటు చేసుకుంటే రైతు ఆర్థిక పురోభి వృద్ధి ఉంటుందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతలచెరువు గ్రామంలో బుధవారం ఆయన దున్నపోతు దూడల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయానికి అనుబంధంగా పశు పోషలను చేపడితే ఆర్థికంగా రైతుకు చేదోడుగా ఉంటుందని ప్రతి రైతు పోషణను చేపట్టాలని సూచించారు. దున్నపోతు దూడల పెంపక కేంద్రం యజమాని రంగస్వామి కి పశుపోషణ గురించి అవగాహన కల్పించారు అనంతరం పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలో మరో రైతుకు చెందిన ఎద్దు మందగుది అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు రైతు తెలపడంతో ఆ ఏద్దుకు డెస్మటమి ఆపరేషన్ చేసి ఎద్దుకు ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా రైతులు డాక్టర్ రమేష్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# డిగ్రేడ్ విద్యార్థుల మెరుగైన విద్యకై ప్రత్యేక కార్యక్రమం.



కుందుర్పి (మేజర్ న్యూస్) 10వ తరగతిలో చదువులో పూర్తిగా వెనుకబడి ఉన్న డి గ్రేడ్ విద్యార్థులకు రెసిడెన్షి యల్ పద్ధతిలో విద్యను అందించి మెరుగైన ఫలితాలు సాధించుటకు ట్రైనింగ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కుందుర్పి మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీ గ్రేడ్ లో ఉన్న 78 మంది బాలురుల స్థానిక బిసి రెసిడెన్సియల్ హాస్టల్లో మరియు 12 మంది డి గ్రేడ్ బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో బుధువారం చేర్పించడం జరిగింది. ఈకార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, తిప్పేస్వామి, ప్రధానోపాధ్యాయులు గోపీచంద్,బిసి.తిమ్మప్ప, యల్. శ్రీనివాసులు, నాగరాజు, రామచంద్రరెడ్డి, కేజీబీవీ ఎస్ఓ నిర్మల, ఉపాధ్యాయులు, నాగరాజు,జయరాములు,ఎంఐఎస్ కో ఆర్డినేటర్ దాదావలి,సిఆర్పి లు మహేష్,మోహన్ బాబు, నాగభూషణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతలో నయా దందా




**అనంతవాసులు మోసపోక ముందే కుట్ర కోణం బయటపెట్టిన "నేటి దినపత్రిక**

2025 జులై మాసంలో మందులు కాస్మోటిక్స్ అమ్ముకునేందుకు రూ.50 వేల పెట్టుబడితో సంస్థను ప్రారంభించి.. ఆరు నెలలు తిరగకముందే చైన్ వ్యాపారానికి జిల్లా మెడ్ నిర్వాహకుడు తెర తీశాడు. లాభాలను డాలర్లలో ఇస్తానని ముద్రించిన బ్రోచర్ సైతం నగరంలో విస్తృతంగా పంపిణీ చేస్తున్నారు. అసలు ఈ మెడ్ జిల్లా.. స్థాపన మొదలు చేస్తున్న మోసాలను కథనాల రూపంలో పాఠకులు ముందుకు తీసుకొస్తాం.




డాలర్లలో బోనస్ లాభాలు ఇస్తానని ముద్రించిన బ్రోచర్

ప్రతి వారం 1:30 డాలర్ సంపాదించే అవకాశం ఉందని ఆశ చూపి ఈ వ్యవహారానికి తెర లేపారు. ఇందులో భాగంగా తొలి పెట్టుబడి వ్యయంగా లక్ష రూపాయలు చెల్లిస్తే ఫ్రాంచైజీ పేరుతో ఒక కంప్యూటర్ మరియు ఒక టేబుల్ అందిస్తారు. ఇక్కడి నుంచి మొదలైన తమ ప్రయాణం పేరుతో కార్యాలయం ప్రారంభించిన అనంతరం అతని లింక్ ద్వారా మరో ఇద్దరు కొత్త వ్యక్తులను సభ్యులుగా చేర్చడం అతని బాధ్యతగా తీసుకోవాలి... ఇలా ప్రారంభమైన అతని వ్యవహారం అంచలంచెలుగా ఎదిగేందుకు తోడ్పాటు లభిస్తుందని ఈ వ్యవహారానికి సంబంధించి గురువారం అనంతపురం నగరంలోని నడిబొడ్డున ఈ చైన్ లింక్ పేరుతో నూతన కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభిస్తున్నారు.

**డాలర్లలో లాభాలు ఇస్తాడట..!!**

**ఫ్రాంచైజీ పేరుతో ఏర్పాటు**

**నగరం నడిబొడ్డున వ్యవహారం**

**నేడే జిల్లా మెడ్ మోసం ప్రారంభం**


ఈ నేపథ్యంలో వ్యాపార లావాదేవీలను బిజినెస్ ప్రపోజల్ అంటూ ఏకంగా డాలర్ల మాటున సంపాదించుకునేందుకు అవకాశం ఉంటుందని ఈ వ్యవహారం ప్రతివారం మీరు చెల్లించిన డబ్బుకు అదనంగా సంపాదించే అవకాశం ఉందని చెబుతూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే తీరుగా ఈ వ్యవహారాన్ని మొదలుపెట్టారు. లక్ష రూపాయల పెట్టుబడి అనంతరం ప్రతివారం 1:30 డాలర్ ప్రకారంగా 120 వారాలపాటు ఆదాయం సమకూరేదుకు అవకాశం ఉందని నూతనంగా ప్రవేశపెట్టిన ఈ వ్యవహారంతో అమాయకులైన వారిని ముగ్గులోకి దించేందుకు అత్యంత చాకచక్యంగా వ్యవహారాన్ని నడుపుతున్నారు.

అనంతలో నయా దందాకు శ్రీకారం చుడుతున్నారు. ఏకంగా చైన్ లింక్ పేరుతో ఇప్పటికే అనేక వ్యాపార లావాదేవీల పేరుతో కుచ్చుటోపి పెట్టి బోర్డులు తిప్పే స్తున్న ఘటనలు పెద్ద ఎత్తున అటు రాష్ట్రంలో ఎటు జిల్లాలో చోటు చేసుకుంటున్నా నేపథ్యంలో మరో నయా దందా అనంతలో పురుడు పోసుకుం టుంది. ఏకంగా మెడ్ జిల్లా పేరుతో నయా దందాకు శ్రీకారం చుట్టారు.

అనంతపురం బ్యూరో/ప్రతినిధి, మేజర్ న్యూస్

## అనంతలో నేడే ప్రారంభం

నగరం నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ కు కూత వేటు దూరంలో నూతన కార్యాలయాన్ని ఆ సంస్థకు సంబంధించిన ఎండి గురువారం ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారానికి సంబంధించి పాంప్లెట్లను పంచి పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేస్తున్నారు. ప్రధానంగా ఆరోగ్య వ్యవహారంతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి ఎలాంటి పరిస్థితులలోనూ నష్టం వాటిల్లే అవకాశం ఉండదని దీంతో పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక సంఖ్యలో డబ్బులు సంపాదించుకునేందుకు అవకాశం ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. దీనికోసం నాయకులైన వారిని లక్ష్యంగా చేసుకొని ఈ వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా నడిపించేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ప్రతి వారం డాలర్ల ప్రకారం ఖాతాలో జమ అవుతుందని పెట్టిన డబ్బుల పెట్టుబడి కి సంబంధించి ఎప్పటికప్పుడు టార్గెట్ ను పూర్తి చేసిన తర్వాత తమ ఖాతాలో జమ అయిన మొత్తాన్ని విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేస్తున్నారు. దీని ద్వారా లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 30 వేల ప్రకారం ప్రతి నెల డబ్బు తిరిగి వస్తుందని చెప్పిన అనేక బోర్డు తిప్పేసిన వ్యవహారాన్ని జిల్లా ప్రజలు గుర్తించారు. ఇదో కొత్త రకమైన వ్యవహారానికి తెరలేపే విధంగా ఈ వ్యవహారంపై పోలీసు రెవెన్యూ శాఖల అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి ప్రజలు మోసపోకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



Government of India
Form GST REG-06
[See Rule 10(1)]
Registration Certificate

MED ZILLA GENERICS PRIVATE LIMITED
MED ZILLA GENERICS PRIVATE LIMITED
Private Limited Company
Building No./Flat No.: 3-9-246/A
Road/Street: Reddy colony
Locality/Sub Locality: D H Suthoon
City/Town/Village: Hanumakonda
District: Hanumakonda
State: Telangana
PIN Code: 506011
From 05/06/2025 To Not Applicable
Regular
SARAVANAMRAJENDRAN CHITTOOR
Superintendent
HYDERABAD
05/06/2025

## నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం జస్వంత్ రావు



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఎం. జస్వంత రావు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నగర ప్రజలందరికీ హృదయపూర్వక వందనాలు తెలియచేస్తూ, నాకు అప్పగించిన ఈ బాధ్యతను నిజాయితీగా, పారదర్శకంగా మరియు ప్రజా సేవా దృక్పథంతో నిర్వహిస్తానని తెలియచేసారు అనంతపురము నగర అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, రహదారుల సంరక్షణ మరియు వీధి దీపాల వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదల ప్రాధాన్య లక్ష్యాలు అని తెలియచేసారు. ప్రజలకు త్వరితగతిన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని నగర అభివృద్ధికి కృషిచేస్తానని తెలియచేసారు. నగరాన్ని పరిశుభ్రంగా హరితంగా మరియు అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ప్రజల సహకారం అత్యంత అవసరమని, పన్నులు, ఇతర చార్జీలను సమయానికి చెల్లించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను వేర్వేరుగా వర్గీకరించి అందించడం వంటి విషయాలలో ప్రతి పౌరుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ప్రజల సమస్యలు సూచనలను స్వాగతిస్తున్నాను. మీ సమస్యలను పరిష్కరిం చేందుకు మున్సిపల్ కార్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రజల భాగస్వామ్యంతో అనంతపురము నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం నూతన కమిషనర్ జస్వంత్ రావు పిలుపునిచ్చారు.



## హెడ్ నర్స్‌కు సన్మానం

**ఘనంగా సన్మానించిన నర్సింగ్ సిబ్బంది**

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కే ఉమాదేవి పదోన్నతి పై నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళుతున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఆమెను నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు హెడ్ నర్స్ గా పదోన్నతి లభించడంతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె సేవలు ఎనలేని వని కొనియాడుతూ పదోన్నతి పై వెళుతుండడంతో తన సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లు నిర్మల బాయి, లలిత, నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు లలిత, ఆర్ బి పద్మ తదితరులు పాల్గొన్నారు.





## చాట్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ఎమ్మెల్యేకు పూర్ణకుంభాలతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు వేద పండితులు**

**ప్రజలు సంతోషలతో ఉండాలని దేవి మాత కు ప్రత్యేక పూజలు - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఎమ్మెల్యే రాకతో బ్రహ్మరథం పట్టిన మోరేపల్లి ప్రజలు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : రూరల్ పరిధిలోని మోరేపల్లి గ్రామంలో చాట్లమ్మా దేవి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు పూర్ణ సంఘాలతో ప్రజలు వేద పండితులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాకతో ప్రజలు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ చాట్లమ్మ దేవి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి, ఈ సంవత్సరం రైతులకు సకాలంలో వర్షాలకు కురిసి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు, దేవి విగ్రహ ప్రతిష్ట తదితర పుణ్య కార్యక్రమాలు చేయడం గ్రామంలో సంతోష వాతావరణము కలిగించడం ఆనందకరమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణ చేసి యాగశాలలో ప్రత్యేక హోమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రజలతో కలిసి స్వామి వారి ప్రసాద కార్యక్రమాలలో ఎమ్మెల్యే భాగస్వాములై ప్రజలతో మమేకం కావడంతో మోరేపల్లి గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోరేపల్లి మల్లికార్జున, ప్రజలు, కార్యకర్తలు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు

# భరోసా

### చెన్నేకొత్తపల్లిలో భారీ వీల్‌చైర్ అసెస్మెంట్ క్యాంప్



**చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్):** నడవలేని స్థితిలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు టింబక్టు కలెక్టివ్ మరియు ప్రతిభ వికలాంగుల సొసైటీ సంయుక్తంగా ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. మొబైస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో బుధవారం చెన్నేకొత్తపల్లిలో విభిన్న ప్రతిభావంతుల కోసం ఉచిత 'ఎలక్ట్రికల్ వీల్‌చైర్ అసెస్మెంట్ క్యాంప్' నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక రామగిరి, చెన్నేకొత్తపల్లి, పెనుగొండ, రొద్దం, సోమందపల్లి మండలాల నుండి దాదాపు 70 మంది విభిన్న ప్రతిభావంతులు హాజరయ్యారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి పూర్తి పక్షవాతం మరియు వెన్నెముక గాయాల బారిన పడి కదలలేని స్థితిలో ఉన్న మరో 30 మంది బాధితులు ఈ క్యాంప్‌కు రావడం విశేషం.

**రెండు నెలల్లో పంపిణీ**

మొబైస్ ఇండియా ఫౌండేషన్ సోషల్ ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ తరుణ్ మరియు వారి బృందం ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరీక్షించి అసెస్మెంట్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాధితుల అవసరాలను గుర్తించామని, అర్హులైన వారందరికీ రాబోయే రెండు నెలల వ్యవధిలో అత్యాధునిక ఎలక్ట్రికల్ వీల్‌చైర్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మిళిత ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ జయశ్రీ, ప్రతిభ సొసైటీ సీఈఓ నరసింహులు మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులు స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ వీల్‌చైర్లు బాధితులు ఇతరులపై ఆధారపడకుండా తమ పనులు తామే చేసుకునేందుకు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిళిత సంస్థ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.45లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం

**-బిటిరోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎన్డీఏ కూటమి నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** సోమందేపల్లి మండలంలో హిందూపురం మెయిన్ రోడ్ నుండి రేణుకా నగర్ వరకు ఎన్నికల హామీల్లో భాగంగా రూ.45,00,000 లక్షల రూపాయలతో బిటి రోడ్ నిర్మాణంకు బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ ఆశీస్సులతో బుధవారం ఆదేశాలతో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణుకా నగర్ వాసులు మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్ నిర్మాణం కోసం అనేక పోరాటాలు చేసినప్పటికీ రోడ్ నిర్మాణం జరగలేదన్నారు. గత ఎన్డీఏ కూటమి యం. ఎల్.ఏ అభ్యర్థి సవితమ్మ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు నేడు తారు రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు, టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సిద్ధలింగప్ప, భాను కీర్తి, సంజీవ రెడ్డి, నీరుగంటి చంద్ర శేఖర్, శరత్ చంద్ర రెడ్డి, ఈదులబళాపురం సర్పంచ్ రామక్క, కాంట్రాక్టర్ ధనుంజయ్ నాయుడు, డి.ఈ.వెంకటరమణ, జే.ఈ.రవికుమార్, జనసేన నాగరాజు, బీజేపీ మండల కన్వీనర్ మంజునాథ్, మద్దిలేటి, రమేష్, అనసూయమ్మ, సుజాతమ్మ, టీడీపీ పంచాయతీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ప్రీ-స్కూల్‌కు హాజరైన 8 మంది పిల్లలను పరిశీలించారు. పిల్లలతో కొంతసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లల బరువు ,ఎత్తు కొలతలను పరిశీలించి, వయస్సుకు తగ్గ ఎత్తు లేని పిల్లల కోసం ఎత్తు పెరుగుదలకు అవసరమైన కార్యాచరణలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. పోషణ ట్రాకర్ యాప్‌లో పిల్లల గ్రోత్ చార్ట్‌ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ప్రీ-స్కూల్ మెనూ ,ఉడికించిన గుడ్డు నాణ్యతను పరిశీలించారు. గుడ్ల రంగు, పరిమాణాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పిల్లలను అడిగి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రీ-స్కూల్ కార్యక్రమాలను సమీక్షించి, జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి ప్రీ-స్కూల్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు కేంద్రంలోని త్రాగునీటి సరఫరా ,మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి, వాటిని పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు.

## తిమ్మమాంబ ఉత్సవాలను జయప్రదం చేయండి

**- కన్వీనర్ రాజశేఖర్ బాబు**



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో సీనియర్ టీడీపీ నాయకులు బషీర్ అహ్మద్ నివాసంలో బుధవారం మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఎన్.పి.కుంట మండలంలోని తిమ్మమ్మమర్రిమాను (గుటి బైలు) గ్రామంలో అనాదిగా జరిగే మహా శివరాత్రి పండుగ తిమ్మమాంబ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ఈషా ఫౌండేషన్ సౌజన్యంతో ఈ నెల 14,15,16 తేదీలలో జరిగే ఉత్సవాలలో వివిధ కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగింది. అందరూ కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు పాల్గొని శివానుగ్రహం పొందాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల ఆంజనప్ప, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కలక్ష్మీ నారాయణ, రామాంజనేయులు, గ్రామ కమిటీ కన్వీనర్ బూసిపల్లి నరసింహారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ వైసీ రమణారెడ్డి, గ్రామకమిటీ వైస్ చాంద్ భాషా, బావాజీ, నాసు నరసింహులు, దేవలం వేణు తదితరులు పాల్గొన్నారు.

## అనంత విద్యార్థులకు బెస్ట్ ఛాయిస్.. గ్లోబల్

**సీబీఎస్ఈ అనుమతితో**
**మరో మైలురాయి దాటిన గ్లోబల్ విద్యాసంస్థలు...**

**నాణ్యమైన విద్య.. గుణాత్మక బోధనకు కేరాఫ్..**

**గ్లోబల్ పాఠశాలకు సి బి ఎస్ ఈ**
**అనుబంధ నంబర్ 130829 కేటాయించిన ఎన్ సి ఈఆర్ టీ**






**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అత్యున్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా.. భవిష్యత్తులో వారే స్వయంగా సంస్థలు, పరిశ్రమలు స్థాపించాలన్నా.. బ్రాండ్ నేమ్ కాదు.. బ్రాండెడ్ ఫ్యాకల్టీ అవసరం అన్న సంకల్పంతో అనంతనగరంలో స్థాపించబడ్డ ది గ్లోబల్ స్కూల్ మరో మైలురాయిని దాటింది. న్యూఢిల్లీ ఎన్ సి ఈఆర్ టీ బోర్డు వారు అనంతపురం టీవీ టవర్ వద్దనున్న గ్లోబల్ పాఠశాలకు సి బి ఎస్ ఈ అనుబంధ నంబర్ 130829 కేటాయిస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఉమ్మడి జిల్లాల విద్యార్థులకు ఇప్పుడు ది గ్లోబల్ పాఠశాల బెస్ట్ ఛాయిస్ గా మారుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రులు కలలు కంటున్న సి బి ఎస్ ఈ సిలబస్ పాఠశాలగా గ్లోబల్ పాఠశాల రూపాంతరం చెందడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, గ్లోబల్ స్కూల్ యాజమాన్య సభ్యులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సి బి ఎస్ ఈ సిలబస్ ద్వారా అనంత విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు నైతిక విలువలు.. క్రీడలు.. నాయకత్వ లక్షణాలు.. ఇలా వారిలో సంపూర్ణ వికాసం ఏర్పడుతుందని వారు తెలిపారు.







## ఉపాధి సిబ్బందితో ఏపీడి సమావేశం



**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉపాధిహామీ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలాఖరు వరకు తర్వాత కొత్త పనులు ప్రారంభిస్తామని సూచించారు. కొత్త పనులలో పాల్గొనే ఉపాధి కూలీలకు ప్రభుత్వం నిర్ణయాల ప్రకారమే క్షేత్రస్థాయి, సిబ్బంది టెక్నికల్ సిబ్బంది, పనులు కలిగించుట, క్షేత్రస్థాయిలో అవినీతికి పాల్పడితే వారిపై శాఖాపరమైన శాఖ కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శకుంతల, కార్యాలయ సిబ్బంది జనార్ధన్ ,ఏపీవో శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు జప్తు

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీరంగరాజులపల్లి పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో నిఘా ఏర్పాటు చేసిన ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాలుగు ట్రాక్టర్‌లను బుధవారం ఎస్ఐ రంగడు యాదవ్ అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు. అనంతరం ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు. జప్తు చేసిన ట్రాక్టర్లను కోర్టు కి లెటర్ పెట్టమని తెలిపారు.

# జాబ్ మేళాలో 75 మందికి ఉద్యోగాలు

**- హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నందు నిర్వహించిన జాబ్ మేళాలో 75 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ఈ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో, సంపూర్ణ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 12 మంది ప్రతిభావంతులైన యువతలకు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ అందించడం జరుగుతోందని, అలాగే లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా 25 మంది యువతలకు ఉచిత ఐఏఎస్ శిక్షణ కల్పించబడుతోందని హరీష్ బాబు వెల్లడించారు. అదేవిధంగా జాబ్ మేళాల ద్వారా ఇప్పటివరకు సుమా రు 2,400 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి చేశారన్నారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు 12 కంపెనీల ప్రతినిధులు హాజరై నియామక ప్రక్రియ నిర్వహించారు. సుమారు 149 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 75 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ అధికారి బాల జోషి, నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్మెంట్ అధికారి తేజకుమార్, సీడాప్ ప్లేస్మెంట్ అధికారి నారాయణ స్వామి, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సీడాప్, ఎంప్లాయిమెంట్ అధికారి మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ..

**-సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్**

**పలు పథకాల పురోగతిపై ఆరా**



**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ రామగిరి తహసీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా భూమి రీ-సర్వే ప్రక్రియ మరియు సోలార్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించారు. జాయింట్ కలెక్టర్ రీ-సర్వే రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వే రాళ్లు పాతడం, మ్యాపుల తయారీలో ఖచ్చితత్వం ఉండాలని అదేశించారు. నిర్దేశించిన గడువులోగా రీ-సర్వే పూర్తి చేసి, రైతులకు భూ హక్కు పత్రాలు అందజేయాలని సిబ్బందికి సూచించారు. సరిహద్దు వివాదాల వల్ల సర్వే ఆగిపోకూడదని క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సోలార్ ప్రాజెక్టులపై ఆరా తీశారు. రామగిరి ప్రాంతంలో ఉన్న సోలార్ పవర్ ప్రాజెక్టుల భూసేకరణ మరియు వాటి పనితీరుపై జెసి ఆరా తీశారు. ప్రభుత్వ భూముల కేటాయింపులో ఉన్న అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు లేదా ప్రభుత్వానికి రావలసిన నష్టపరిహారం/ప్రయోజనాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజల నుండి వచ్చే 'స్పందన' ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. హాజరు మరియు రికార్డులు: కార్యాలయ సిబ్బంది హాజరు శాతాన్ని మరియు దస్త్రాల నిర్వహణను పరిశీలించి, పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రెవెన్ డివిజన్ మహేష్ తాసిల్దార్ చెన్నకేశవ నాయుడు మండల సర్వే పద్మావతి రెవిన్యూ పాల్గొన్నారు

# విద్యార్థులను అభినందించిన పెనుకొండ సబ్ కలెక్టర్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** 2025 నవంబర్ లో నిర్వహించిన (ఎన్టిసి) నేషనల్ టీచర్స్ కౌన్సిల్, నేషనల్ లెవెల్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష నందు గ్లోబల్ జైన్ సీబీఎస్ఈ విద్యార్థులు విశేష ప్రతిభను కనపరచి ప్రత్యేకమైన గుర్తింపును పొందారు అని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. 5వ తరగతికి చెందిన టిఎస్ స్కందన్ (హెచ్ టి.ఎన్ఓ - 52511015117) జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. మరియు 9వ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. గణిత విభాగం నందు 23 మంది విద్యార్థులు బాగారు పతకాలను, సాంఘిక శాస్త్రం నందు 5 గురు విద్యార్థులు రజిత పతకాలను సాధించారు. వీరందరినీ పెనుకొండ సబ్ కలెక్టర్ వారి కార్యాలయం నందు అభినందించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, తల్లితండ్రులను, పాఠశాల ప్రిన్సిపాల్స్ డైరెక్టర్ఫ్ ను కరస్పాండెంట్ శ్రీనివాసులు అభినందించారు.

# బొగ్గులు కాల్చడం ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పు

**ఏ లైసెన్స్ లేకున్నా పట్టించుకోని అటవీ శాఖ అధికారులు.**



**కుందుర్పి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అడవి ప్రాంతంలో, గ్రామాల అంచులు అనాధికారంగా బొగ్గులు కాల్చడం రోజురోజుకి పెరిగిపోతుంది. అర్ధరాత్రి వేళల్లో రహస్యంగా బొగ్గుల బట్టీలు ఏర్పాటు చేసి చెట్లు నరికి కాల్చడం వల్ల పర్యావరణం కాలుష్యం తోపాటు, ఈకాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రమైన ప్రమాదంలో పడుతుంది. బొగ్గలు కాల్చే సమయంలో వచ్చేదట్టమైన పొగ శ్వాసకోశ సమస్యలు,కళ్ళు మంటలు రావడం, దగ్గు,అస్తమా వంటి వ్యాధులు పెరిగిపోతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు వృద్ధులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు అడవిసంపద నశించి, భూగర్భజలాలు తగ్గిపోవడం, ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం వంటి దీర్ఘకాలిక సమస్యలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం బోగ్గలు కాల్చడాన్ని నిషేధించిన విషయం తెలిసిందే. ఐతే మండలంలో అధికారుల పర్యవేక్షణ లోపం వలన కొందరు అక్రమ వ్యాపారులు బహిరంగంగానే భట్టీలు నడుపుతున్నారు. బండమీదపల్లి,అల్లాపురం, బసాపురం,ఆపిలేపల్లి, మలయానూర్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా అక్రమ బట్టీలు కనబడుతున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ చేసి అక్రమంగా బొగ్గు కాలుస్తున్న వారి పట్ల చర్యలు తీసుకొని, పర్యావరణ కాలుష్యాన్ని, వన్యప్రాణులను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా బత్తలపల్లి జెడ్పిటిసి కోటి సుధ నియామకం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి మండల జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధకు పార్టీలో సముచిత స్థానం లభించింది. ఆమెను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు కోటి సుధ పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిధా రాజ్‌కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కి, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీను కి సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ శేఖర్ స్వామి గారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ధర్మవరం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర స్థాయిలో బిజెపిని బలోపేతం చేయడానికి, మహిళా విభాగం తరపున పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు.

## కునుకుంట్లలో 'పొలం పిలుస్తోంది'

**- రైతులకు పంట నమోదు, రాయితీలపై అవగాహన**




**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండలంలోని కునుకుంట్ల గ్రామంలో బుధవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ హాజరయ్యారు. గ్రామ రైతులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేఖర్ నాయక్ మాట్లాడుతూ రైతులకు వివిధ పంటలపై అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. పంటల పెంపకంలో శాస్త్రీయ విధానాలు పాటిస్తే దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అలాగే ఆధునిక వ్యవసాయ సాంకేతికతలో భాగంగా డ్రోన్ల వినియోగం, వాటి ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కందులు (తూర్దాల్) కొనుగోలు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్వింటాల్‌కు రూ. 8,000 ప్రారంభ ధరతో కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఎచ్ఏ గౌతమి, గ్రామ రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, సకాలంలో నమోదు చేయించుకోవడం ద్వారా లాభాలు పొందేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

## ఎంజేపీ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**-5వ తరగతి, జూనియర్ నూతన ప్రవేశాలు**

**-6, 7 ,8 తరగతులలో ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష**

**- ఫిబ్రవరి 2 నుండి మార్చి 4 వరకు ప్రవేశాలకు దరఖాస్తు గడువు**

**- -జిల్లా కన్వీనర్ అష్రత్ వలి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని మహాత్మ జ్యోతిబా బిసి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నూతన ప్రవేశాలు, 6,7, 8 తరగతు లలో ఖాళీ సీట్ల ప్రవేశాల కోసం.. జిల్లాలోని విద్యార్థిని ,విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ అష్రత్ వలి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 2 నుంచి మార్చి 4 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ తెలిపారు. ఐదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12న ఉదయం , 6, 7, 8 తరగతిలలో మిగిలిపోయిన సీట్లకు ఏప్రిల్ 19న మధ్యాహ్నం ప్రవేశ పరీక్ష , జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏప్రిల్ 19న ఉదయం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మరి మీరు వివరాలకు ఎం జె పి గురుకుల పాఠశాలల వెబ్ సైట్, లేదా జిల్లా కన్వీనర్ సెల్ నెం: 8125840147కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ తపాలా కార్యాలయము నందు పోస్టల్ సూపరింటెండెంట్ రెడ్డి భాషా ఆధ్వర్యంలో జరిగిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పిఎల్ఐ, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్పిఎల్ఐ అవగాహన సదస్సు కార్యక్రమంలో పెనుకొండ సబ్ డివిజన్ కార్యాలయం పరిధిలో తపాలా సిబ్బంది పెనుకొండ ఎస్ఓ, రొద్దం ఎస్ఓ పెనుగొండ ఫోర్ట్ ఎస్ఓ సిబ్బంది పాల్గొనడం జరిగినది. సూపరిం డెంట్ ప్రజల సంక్షేమం కూర్చిన అవగాహన సదస్సులో పిఎల్ఐ పి ఎల్ ఐ మరియు ఆర్పిఎల్ఐ మేళాలను గురించి వివరంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు, పోస్టల్ సిబ్బందికి ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ అమూల్య సహకారాలు అందించిన పోస్టల్ సూపరింటెండెంట్ రెడ్డి భాషా మరియు ఐ పి ఓ అనిల్ రెడ్డి మరియు పోస్ట్ ఆఫీస్ హిందూపూర్ డివిజన్ ఏ ఎస్ పి మల్లికార్జున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్మాస్టర్ పెనుగొండ పివి రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మమ్మ ఉత్సవాలకు ఉచిత బస్సులు ఏర్పాటు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మమర్రిమాను వద్ద 14,15, 16లలో జరుగు ఉత్సవాలకు ఉచిత బస్సులను భక్తులకు ఏర్పాటు చేసిన ట్లు మండల తెలుగుదేశం నాయకులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రతి ఊరికి బస్సుసౌకర్యం ఏర్పాటు చేశామని, మహిళలతో పాటు పురుషులు కూడా ఈ ఉత్సవాలకు ఉచిత ప్రయాణం కల్పిస్తు న్నామని సూచించారు. ప్రతి గ్రామంలో నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కదిరి ప్రాంతం నుంచే కాక కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలలో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారన్నారు. ఈ ఉత్సవాలను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ మండల కన్వీనర్ శ్రీరాములునాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రవి, శంకర్, రఘునాథ్ రెడ్డి, విజయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## బల్ జైన్ సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులకు సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ అభినందనలు



**పెనుకొండ, మేజర్ న్యూస్:** గత సంవత్సరం నవంబర్ లో నిర్వహించిన (ఎన్టిసి) నేషనల్ టీచర్స్ కౌన్సిల్, నేషనల్ లెవెల్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష నందు గ్లోబల్ జైన్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ప్రత్యేకమైన గుర్తింపు పొందినట్లు సిబిఎస్ఈ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. 5 వ తరగ తి విద్యార్థిని టీవిస్ స్కందన్ జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానాన్నిసాధించారు. 9వ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. గణిత విభాగంలో 23 మంది విద్యార్థులు బంగారు పతకాలను, సాంఘిక శాస్త్రం నందు 5మంది విద్యార్థులు రజిత పతకాలు సాధించారు. బుధవారం విద్యార్థులను పెనుకొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ అభినందించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనుబాబు, కరస్పాండెంట్ శ్రీనివాసులు, డైరెక్టర్లను అభినందించారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీసీ మండల అధ్యక్షులు కదిరిసాని దేవేంద్ర గౌడ్ చేతులమీదుగా పైప్లైన్ పనులను పూజాకార్యక్రమం నిర్వహించి టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధుశ్రీ, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, రవీంద్ర గౌడ్, యల్లప్పలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంవత్సరాల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి మున్సిపల్ లోని 34 వ వార్డు వ్యవసాయ కార్యాలయం ఎదురుగా ఉన్న టీచర్స్కాలనీలో కొన్ని సంవత్సరాల నుంచి రోడ్ల సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీ వాసులు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పందించి వెంటనే పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ కు సమస్యపై మున్సిపల్ కమిషనర్, డి.ఈ, ఏ.ఈ వెంట తీసుకువెళ్లి అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించి ఎన్నో సంవత్సరాలు గా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో తక్షణమే స్పందించి వార్డులో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది. కొన్ని సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్లిన గంటల వ్యవధిలోనే సమస్యలు పరి ష్కరించారని పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బొబ్బిలి రవి, నరసింహులు, శ్రీ రాములు, వెంకటరమణ, హేమంద్ర, 23వార్డు కౌన్సిలర్ షానవాజ్, వార్డు ఇంచార్జీ నీలగిరి ఇనయత్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అజి ముల్లా, అర్బజ్, నవాజ్, ఖైఫ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వనరులపై శిక్షణ కార్యక్రమం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా అమలు అవుతున్న ఉమ్మడి వనరులు పునరుద్ధరణ, జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలులో భాగంగా బుధవారం నల్లచెరువు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి అధ్యక్షతన, మండల స్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి, ఎస్ఎంసి స్ట్రక్చర్ పైన ఒక్క రోజు మాస్టర్ ట్రైన ర్లకు శిక్షణ కార్యక్రమం వర్క్ షాప్ శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఐటిసి (ఇండియన్ టొబాకో కంపెనీ), వై డి ఓ- యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ వారి అనుసంధానంతో వై డివో పిడి క్రిష్ణ గా నంబులపూలకుంట, నల్లచెరువు, తనకల్లు, కదిరి నాలుగు మండలాల్లో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నల్లచెరువు మండలంలో 10 గ్రామాలకు సంబంధించిన ఉమ్మడి వనరుల గ్రామాల్లో, గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 2025-26 సంబంధించి వర్క్ ప్లానింగ్లో డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ లో పొందుపరిచిన వర్క్స్ పొందుపరచడం పై సమావేశంలో చర్చించడం జరిగింది. ఉమ్మడి వనరుల అభివృద్ధి సంరక్షణ ప్రస్తుతం ఎంతో అవసరమని ప్రకృతిలో అనేక మార్పులు సంభవించుకుంటున్న సందర్భంగా ప్రకృతిని రక్షించుకొని జీవజాతిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వై డి ఓ టెక్నికల్ కోఆర్డినేటర్ కళ్యాణ్, పట్నాయక్, శిక్షణా కార్యక్రమంలో తెలియజేశారు . అదేవిధంగా ఇప్పటివరకు మండలంలో ఉమ్మడి వనరుల్లో నిర్వహించినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై, ఎంఎయు, ఐ టి సి ఆక్టివిటీస్ పైన, మరియు సమగ్ర సమాచారం డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ డిపిఆర్ ఉపాధి సిబ్బందికి తెలియపరిచి సంబంధిత ఎన్ఆర్ఎం వర్క్స్ వివరాలు వారికి తెలియపరచారు. మండలంలో 10 గ్రామాలలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి. క్రాంతి ఈసీ సుబ్బారెడ్డి, ఈసీ రమేష్, హిమకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సత్య సాయి జిల్లా కమ్యూనిటీ ఆర్గనైజర్ బి విశ్వేశ్వర, అనంతపురం జిల్లా కమ్యూనిటీ ఆర్గనైజర్ రంగారెడ్డి, సిఆర్పి గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి గాయాలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్. :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పైకప్పు పెచ్చులు ఊడి పడటంతో విద్యార్థికి గాయాలయ్యాయి. స్థానిక విద్యార్థులు తెలిపిన వివరాలు మండలంలోని బోయపల్లికి చెందిన రోహిత్ అనే విద్యార్థి పాఠశాలలో 8వ తరగతి క్లాస్ లో ఉండగా పాఠశాలలో పైకప్పు పెచ్చులు ఊడి కింద పడ్డాయి. దీంతో రోహిత్ అనే విద్యార్థి తలకు గాయాలయ్యాయి. ఉపాధ్యాయులు వెంటనే 108 వాహనం ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## విద్యుత్ భద్రతపై కార్యక్రమం





**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సబ్ డివిజన్ పరిధిలోని డి 1, డి 2 రూరల్ సెక్షన్లకు చెందిన సబ్ స్టేషన్ఆపరేటర్లు, విద్యుత్ సిబ్బందికి బుధవారం విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాడిపత్రి టౌన్ సబ్ స్టేషన్లో అనంతపురం విజిలెన్స్ ఉ ఏపీటీఎస్. పీస్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు"విద్యుత్ భద్రత" కార్యక్రమంలో భాగంగా, "విద్యుత్ ప్రమాదాలు -- నివారణ చర్యలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఏపీటీఎస్. ఎస్.ఐ ప్రేమ మాట్లాడుతూ, అనుమతి లేని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ లైన్ క్లియరెన్స్ ( ఎల్. సి) ఇవ్వకూడదని, అలాగే అనధికార వ్యక్తులను సబ్స్టేషన్ ఆవరణలోకి అనుమతించరాదని స్పష్టంగా సూచించారు. సబ్స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధి నిర్వహణలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా, షిఫ్ట్ ఆపరేటర్లు మరియు విద్యుత్ సిబ్బంది మధ్య లైన్ క్లియరెన్స్ విషయంలో, ఫీడర్ల విషయంలో స్పష్టమైన అవగాహన తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో తాడిపత్రి టౌన్ డి -1 ఏఈఈ శ రాజారావు, ఐ-2, రూరల్ ఇన్చార్జ్ టౌన్ ఏఈఈ రామాంజనేయ రెడ్డి, అలాగే ఏపీ.టీ.ఎస్ హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, కానిస్టేబుల్ నాగవర్ధన్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయోగాల ద్వారా వినూత్న ఆలోచనలు

– జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్



**రాప్తాడు మేజర్ న్యూస్:** సైన్స్ ప్రయోగాల ద్వారా విద్యార్థులలో వినూత్న ఆలోచనలు ఆవిష్కృతం అవుతాయని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యురేకా సైన్స్ ఎక్స్ పో-2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్లో మండల విద్యాధికారి పి. మల్లికార్జున చేత విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే సైన్స్ ప్రయోగాలు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణించవచ్చని అలా చేయడమే జెవివి లక్ష్యం అని అన్నారు. యురేకా ఎక్స్ పో కార్యక్రమం ద్వారా ఇన్నోవేషన్ టెక్నాలజీ, పర్యావరణ, వ్యవసాయం, అపోహలు శాస్త్రీయ వివరణ అనే అంశాలపై నో కాస్ట్ లో కాస్ట్ తో విద్యార్థులు ప్రయోగాలు చేసి వాటికి సంబంధించిన వీడియోలను జెవివి రాష్ట్ర కార్యాలయానికి మార్చి 8 లోపల పంపాలని ఆయన తెలిపారు. ఫిబ్రవరి మాసం సైన్స్ మాసమని అందుకు విద్యార్థులు ప్రతిరోజు ఏదో ఒక కొత్త ప్రయోగాన్ని చేయాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి దేవి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి విషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి



**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 11:** ఉమ్మడి జిల్లాలో ఆర్డీటీ సేవలు అంతరించే పోయేటందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం మే కారణం అని జాతీయ బహుళర్థక సంక్షేమ సంఘం అధ్యక్షులు డా : అబ్దుల్ రజాక్ గఫూర్ ఆవేదన వ్యక్తం చేశారు, నగరం లోని తన కార్యాలయం లో ఓ సమావేశం లో మాట్లాడుతు ఆర్డీటీ కి 2025 నుండి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయకపోడశీ బాధాకరం, అంతే కాకుండ వారి ఖాతాలను ఫ్రీజ్ చేయడం ఉద్యేశపూర్వంకంగానే కుట్ర జరుగుతుంది. జిల్లాలో పేదరికనిర్మూలనకు లక్ష్యముగా పని చేస్తున్న ఆర్డీటీ సంస్థ కు తరిమివేసే ప్రయత్నం జరుగుచున్నది, ఈ రోజు సంస్థ స్థిర ఆస్తులు అమ్ముకునే దుస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దుర్గతికి నెట్టి వేసాయి సంస్థ ఆస్తులు అమ్ముకొంటున్నారు అంటే ఆ సంస్థ మూసివేత కు సంకేతం అని తెలిపారు, ప్రజలు చైతన్యము కాకపోతే తీవ్ర నష్టాలను చూడవలసిన పరిస్థితి వస్తుంది. జరిగే పార్లమెంట్ సమావేశం లో నైనా ఆర్డీటీ సంస్థకు రెన్యూవల్ జరిగేటందుకు మన ఎంపీ లు చొరవ చూపవాలని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ము ఆర్డీటీ సంస్థ మూత పడకుండా కేంద్రప్రభుత్వానికివిన్నవించాలి కోరారు. ఈ కార్యక్రమం లో డా : మమతశ్రీ, షబ్బీర్, దివ్య, రేష్మ, పురుషోత్తం, నరసింహులు ఆర్డీటీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులకు బ్రేక్, నేరాల నియంత్రణే లక్ష్యం!!

**నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం!!**





అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ అనంతపురం జిల్లాలో నేరాల నియంత్రణ, కేసుల వేగవంతమైన పరిష్కారమే లక్ష్యంగా జిల్లా పోలీస్ అధికారి నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎస్పీ సమగ్రంగా సమీక్ష చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న తీవ్ర నేరాలు, స్వల్ప నేరాలు, హత్యలు, బాలలపై లైంగిక నేరాలు, అత్యాచారాలు, దోపిడీలు, చోరీలు, వాహనాల అపహరణ, మిస్సింగ్ కేసులు, మోసాలు, ఆస్తి వివాదాలు, రోడ్డు ప్రమాదాలు, అనుమానాస్పద మృతులు, మాదకద్రవ్యాల కేసులు తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ వారీగా సమీక్షించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పెండెన్సీ తగ్గించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టు విచారణ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే స్పందించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి భద్రత నియమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి ప్రజలు వాటిని ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి సహాయకారిగా వ్యవహరించినప్పుడే పోలీసులపై విశ్వాసం పెరుగుతుందని స్పష్టం చేశారు. సాంకేతికతను వినియోగిస్తూ సమన్వయంతో పనిచేసి మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు. కేసుల ఛేదింపులో, అరెస్టుల్లో, దర్యాప్తు నాణ్యతలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు పోలీస్ అధికారులు, ఉపాధికారులు, సర్కిల్ అధికారులు, ఎస్సైలు పాల్గొన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



# బినామీ పేర్లతో రుణాలు..

**లక్షల్లో మాయం చేసిన మెప్మా అధికారులు..**
**సంఘం సభ్యుల పేర్లు మార్చి ఏమార్చిన వైనం...**
**సంతకాలు చేసిన అనంతకు చెందిన ఇద్దరు సిఐలు...**
**ఇది సత్య సాయి జిల్లా ధర్మవరం లో జరిగిన మోసం..**


**అనంతపురం మేజర్ న్యూస్** పేదరికం నుండి ప్రజలను బయటపడేసేందుకు.. అంతకుమించి చెప్పాలంటే మహిళల ఆర్థిక స్వాలంబనకు చేయూతనివ్వాలన్న సంకల్పంతో ఏర్పాటైన డ్వాక్రా సంఘాలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో మెప్మా అధికారులకు ఆదాయ వనరులుగా మారిపోయాయి. ముఖ్యంగా అనంతపురం, గుంతకల్లు, ధర్మవరం పట్టణాల్లో మున్సిపల్ పరిధిలో ఉన్న మెప్మా అధికార సిబ్బంది చేతివాటం వల్ల సంఘం సభ్యులకు కూడా తెలియకుండా లక్షలాది రూపాయలు కాజేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నప్పటికీ.. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చెప్పటానికి చూస్తుండడం సిగ్గుచేటు.

**అసలు విషయానికొస్తే..**

సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం మున్సిపల్ కార్యాలయం అనుబంధంగా ఉన్న మెప్మా కార్యాలయంలో సిద్దయ్య గుట్టలో అక్కమ్మ స్వయం శక్తి సంఘం పేరుమీద బినామీ పేర్లు పెట్టి 15 లక్షలు కాజేసిన అధికారులను ఏసీబీ అధికారులు గుట్టుగా విచారణకు పిలుస్తున్న ముఖం చాటేస్తున్నట్లు తెలిసింది. వాస్తవానికి అక్కమ్మ స్వయం శక్తి సంఘంలోని సభ్యులు వరలక్ష్మి, చరితమ్మ, నూర్జహాన్, లక్ష్మి, గంగమ్మ, దుర్గమ్మ వీరి పేర్లు బదులు మరో పది మంది నకిలీ పేర్లు నమోదు చేసి ఏకంగా 15 లక్షలు మాయం చేయడంపై ఈ విషయం ఆలస్యంగా సంఘం సభ్యులకు తెలియడంతో సభ్యులు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.



పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు



వివరాలకోసం పోలీసులు కమిషనర్‌కు పంపిన అభ్యర్ధన పత్రం

మోసపోయిన సభ్యులు విషయం కమిషనర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి తమకు న్యాయం చేయాలని చెప్పడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం పై ఉన్నతాధికారులు విచారణకు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఒక్కొక్కరిని విచారణకు రావాలని పిలవడంతో అసలు విషయం బయటకు తెలిసింది. ఆ సంఘం లోని నకిలీ పేర్లు నమోదు చేసింది ఎవరు..? అప్రూవల్ చేయడానికి సంతకాలు చేసిన ఉమ్మడి జిల్లా ( అనంత సీఓలు) ఉద్యోగులు ఎవరు..? ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారు..? ఎవరెవరికి ఎంత మొత్తం వెళ్ళింది..? పూర్తి ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## డిజిటల్ లిటరసి పట్ల అవగాహన అవసరం..

**-ఉమ్మడి జిల్లా జడ్జి రాజశేఖర్**




**పుట్టపర్తి. మేజర్ న్యూస్ :**-డిజిటల్ లిటరేసి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా జడ్జి రాజశేఖర్ తెలిపారు. బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని విజ్ఞాన్ నర్సింగ్ అకాడమీ కళాశాల నందు సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ మనోరంజని అధ్యక్షతన చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ లిటరసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్జి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఎక్కువ సమయం ఇంటర్నెట్ కోసం కేటాయిస్తున్నారన్నారు. భారతదేశంలో ఎక్కువ మందికి అవగాహన లేకుండా అంతర్జాలాన్ని ఉపయోగిస్తున్నారనీ, డిజిటల్ లీటరసి గురించి అవగాహనా కలిగి ఉండటం, బలమైన పాస్ వర్డ్ పెట్టుకోవడం,మన విషయాలు అన్ని గొప్యంగా ఉంచుకోవాలన్నారు. సోషల్ మీడియాలో జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచి రక్షణ, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని వివరించారు. అంతర్జాలంలోకి ఏదైనా సమాచారం పంపే ముందు ఒక్కసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని,మన నిత్య అవసరాలతో పాటు ఇంటర్నెట్ కూడా ఒకటి అయిందన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉంటే వారికి సత్వార న్యాయం చేయడానికి జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఉందని,ఎవరికైన న్యాయ సేవలు కావలసి ఉంటే జిల్లా న్యాయ సేవధికారిని సంప్రదించి ఉచిత న్యాయవాదిని పొందవచ్చు అని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలకు వివాహాలు జరిగినట్లయితే వెంటనే రిపోర్ట్ చేయాలనీ తెలిపారు.అంతకు ముందు విద్యార్థులతో సురక్షిత ఇంటర్నెట్ వాడటం గురించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్,చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కొండప్ప, ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళిధర్, జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది ఫిరోజ్ ఖాన్, ప్రభాకర్, డిసిపియు సిబ్బంది వనజాక్షి సోషల్ వర్కర్, శిశు గృహ మేనజర్ సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన.. విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ ను.. పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా.. తమ సెల్ ఫోన్ లో నమోదు చేసుకోవాలని అనంతపురం డివిజన్ ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కొడిమి, నరసనాయనికుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల ఏవో ఆవుల వెంకటకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఏడిఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ పరిశీలించి.. వ్యవసాయ సిబ్బంది.. రైతులతో వివిధంగా.. ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్, విశిష్ట గుర్తింపు సంఖ్య, పంట నమోదు కార్యక్రమాలను చేస్తున్నారో.. రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏడిఏ మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా.. టెక్నాలజీ జోడించి.. ప్రత్యేక యాప్ లను రూపొందించిందని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఫార్మర్ యప్ ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకోవాలని, పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. కిసాన్ డ్రోన్ అద్దెకు కావలసిన రైతులు యుబరైజేషన్ కిసాన్ డ్రోన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని , యాప్ లో మీకు అద్దెకు కిసాన్ డ్రోన్ ఏ తేదీన ఎప్పుడు కావాలనో అందు సమాచారం పొందుపరిచి అద్దెకు తీసుకోవచ్చునని తెలిపారు. ఏవో ఆవుల వెంకట కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతుకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధారంగానే రైతుకు ప్రభుత్వ సబ్సిడీలు, పనిముట్లు, పంట కొనుగోలు , ఎరువుల, పురుగు మందులు, విత్తనముల సబ్సిడీ ద్వారా అందజేస్తుందని, తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో ఏఈఓ బ్యాళ్ళ మురళీకృష్ణ, గ్రామ ఉద్యాన సహాయకులు సాయి ప్రమోద్, రాప్తాడు మార్కెట్ యార్డ్ సభ్యులు అనిల్ చౌదరి, టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కూలీల హక్కుల కోసం కీలక మైలురాయి 1976 చట్ట సంస్కరణ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఫిబ్రవరి 9, 1976బంధిత అప్పు కూలీ వ్యవస్థను అధికారికంగా రద్దు చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, చట్టం గురించి, కార్మికుల హక్కుల గురించి సమాజం నుంచి బంధిత కూలీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెడ్స్ సంస్థ బంధిత కూలీ వ్యవస్థ (రద్దు) చట్టంపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కళ్యాణదుర్గం లో తహసీల్దార్ భాస్కర్ ,లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సత్యనారాయణ రెడ్స్ స్వచ్ఛంద

## రెడ్స్ సంస్థ

సంస్థ సభ్యులు జయమ్మ, బాలరాజు కలసి బాండెడ్ లేబర్‌కు వ్యతిరేకంగా నిలబడతామని, జిల్లాను బాండెడ్–లేబర్ రహితంగా మార్చడానికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు బాండెడ్ లేబర్ సంబంధించి పోస్టర్స్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చట్టపరమైన అవగాహన, సమాజ భాగస్వామ్యం అన్ని కార్మికులకు గౌరవం, స్వేచ్ఛ మరియు న్యాయం ఉండేలా వాటాదారుల మధ్య సమన్వయ ప్రయత్నాల ప్రాముఖ్యతను తెలిపారు. బాల్య వివాహ విముక్తి రథ యాత్ర లో భాగంగా చాపిరి, కళ్యాణదుర్గం, గోళ్ళ, బోరంపల్లి, సీబాయి, హనీమిరెడ్డిపల్లి గ్రామాల్లో రథయాత్ర కార్యక్రమంలో చేపట్టడం జరిగింది. బోరంపల్లి గ్రామం లో గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీలో బాల్య వివాహ విముక్తి భారత్ రథయాత్ర లో భాగంగా అవగాహనా చేసి సంతకాలు సేకరణ చేయడం జరిగింది.




# జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నారా కొండయ్య నియామకం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నారా కొండయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించి ప్రోత్సహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి కి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు కి, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కి, నారా కొండయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ని నారా కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హరీష్ బాబు, నారా కొండయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా కొండయ్యకు అభినందనలు తెలిపారు.



# ముందస్తు అడ్మిషన్స్ అధిక ఫీజులు అరికట్టండి

### జి వి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ నాయక్

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ స్కూల్ పై అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజుల వసూళ్లు మరియు అర్హతలేని ఉపాధ్యాయుల నియామకంపై విచారణ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని జీవి ఎస్ ఎస్ జిల్లా నాయకులు దివాకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్ జె డి గిరిజ కు వినతి పత్రం అందజేశారు. వంశీకృష్ణ నోబుల్ స్కూల్ యాజమాన్యం 2026--2027 విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే రంగురంగుల కరపత్రాలు ప్రచారం చేస్తూ అక్రమంగా అడ్మిషన్లు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. సీబీఎస్ఈ పేరిట పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది.అదేవిధంగా, సంబంధిత అర్హతలు లేని అధ్యాపకులను నియమించుకుని విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని మా దృష్టికి వచ్చింది. ఇది విద్యా హక్కు చట్టం మరియు సంబంధిత విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఉండే అంశంగా భావిస్తున్నానన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామస్తుల సమావేశం..

### సమావేశానికి హాజరైన ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుతి

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిల సహాయ సహకారాలతో మడకశిర మండలంలోని వై.బి.హళ్లి,గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి,ఆర్, అంబేద్కర్,విగ్రహ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించడానికి సంబంధించ విషయాలపై గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే,ఏ,మారుతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైబిహళ్లి, గ్రామంలో డాక్టర్ బి,ఆర్,అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కేవలం ఒక కార్యక్రమం కాదు అది ఈ గ్రామానికి గౌరవ ప్రతీక మరియు కులమత భేద భావాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా ఐకమత్యంతో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఐక్యతతో అంబేద్కర్, ఆశయాలను గౌరవించేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీనదయాళ్ ఆశయాలే బీజేపీ మార్గదర్శకం : హరీష్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆలోచనా ధారకు పునాది వేసిన మహానుభావుడు, ఏకాత్మ మానవవాదం సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని హరీష్ బాబు పేర్కొన్నారు. పండిట్ దీన దయాల్ వర్ధంతి సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ స్మరణ దినస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ భారతీయ రాజకీయాల్లో ఒక గొప్ప ఆలోచనాపరుడు, త్యాగమూర్తి, సమాజ సేవకుడని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి సంక్షేమం సాధించడమే నిజమైన అభివృద్ధి అని ఆయన విశ్వసించారని తెలిపారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవవాదం సిద్ధాంతం వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం ఈ నాలుగింటి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న గొప్ప భారతీయ ఆలోచన అని హరీష్ బాబు వివరించారు.



# స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా పెట్టుకోవడం ఆనందంగా ఉంది

### సూర్య హైస్కూల్‌లో మొక్కల పెంపకం పై హరీష్ బాబు

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా పెట్టుకొని సూర్య హై స్కూల్ యాజమాన్యం పచ్చదనం కోసం కృషి చేస్తున్న ఆనందదాయకమని హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10,000 మొక్కలు నాటే మహత్తర లక్ష్యంతో చేపట్టిన ఉద్యమానికి కొనసాగింపుగా బుధవారం ధర్మవరం పట్టణంలోని సూర్య హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, పాఠశాల సిబ్బందితో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. హరీష్ బాబు మాట్లాడుతూ,... పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు ప్రారంభమైన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం పెంచుతోందని అన్నారు.



# అంకితభావానికి నిలువెత్తు రూపం దీన్ దయాల్

### బిజెపి రాష్ట్ర మోర్చా కార్యదర్శి కోటి సుధా



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** దేశ నిర్మాణంలో సిద్ధాంతాల కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుడు పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి రాష్ట్ర మోర్చా కార్యదర్శి కోటి సుధా పేర్కొన్నారు. పండిట్ దీన్ దివస్ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ కి స్థానిక పార్టీ కార్యాలయంలో కోటి సుధా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటి సుధా మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ నాయకుడిగా, రాజకీయ తత్వవేత్తగా, "ఏకాత్మ మానవతావాదం" సిద్ధాంత ప్రతిపాదకుడిగా పండిట్ జీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజ సమగ్ర అభివృద్ధి, ఆత్మనిర్భరత, సమతుల్య మానవ వికాసం వంటి విలువలను ప్రతిపాదించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి నిలువెత్తు మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. దేశ నిర్మాణంలో సిద్ధాంతాల కోసం అంకితభావంతో పనిచేసిన ఆ మహనీయుని స్ఫూర్తిని అందరూ ఆచరణలో పెట్టాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో, బత్తలపల్లి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, బీజేవైఎం సత్యసాయి జిల్లా నాయకులు కప్పల సుదర్శన్ ,కోడెకండ్ల బ్యాలా నాగభూషణ, బొంతల పోతులయ్య,పామల విశ్వ, కొంక పెద్దయ్య,కాపాడం చందు,మాతంగి బాబు,ఆర్వేటి ప్రవీణ్, సాకే గోపాల్ , తదితరులు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఉద్భావ 2కె 26

## జాతీయ సంకేతిక సదస్సు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆద్వర్యంలో రెండు రోజుల జాతీయ సంకేతిక సదస్సు ఈ ఉద్భావ 2కె 26 విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూఏ ఇంజనీరింగ్ కళాశాల పులివెందుల ఈసీఈ విభాగాధిపతి ఆచార్య చంద్రమోహన్ రెడ్డి, విచ్చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా. కుటాల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సదస్సులో ముఖ్య అతిధి ఆచార్య చంద్రమోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సెమికండక్టర్ పరిశ్రమ 5జి, 6జి కమ్యూనికేషన్, క్వాంటమ్ కంప్యూటింగ్, ఎడ్జ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాల ద్వారా భారత్ సెమికండక్టర్ తయారీ రంగంలో ప్రపంచ స్థాయిలో ముందంజ వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యం. అనంతరాముడు విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైస్ చైర్మన్ యం. రమేష్ నాయుడు భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ సింపోజియంలో



రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన మొత్తం 544 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, ఈ-నింజా, సర్క్యూట్ హంట్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో వంటి పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఇటువంటి జాతీయ సదస్సులు విద్యార్థులకు వివిధ అంశాలలో అవగాహనను పెంపొదించుకోవడానికి ఉపయోగపడతాయని, సాంకేతిక రంగాలలో రాణించడానికి ప్రతి విద్యార్థి ఇటువంటి సదస్సులలో పాల్గొని అవకాశాలను



అందిపుచ్చుకొని ప్రతిభ కనబరచాలని ఈ సి ఈ విభాగాధిపతి డా. వై. యల్. అజయ్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా. సురేంద్ర నాయుడు, కార్యక్రమ కన్వీనర్, ఈసీఈ విభాగాధిపతి డా. వై. యల్. అజయ్ కుమార్, టెక్నికల్ సింపోజియం కోఆర్డినేటర్ షబ్బీర్ హుస్సేన్, కో-కోఆర్డినేటర్ డా. ఖాదర్ భాష, టెక్నికల్ ఈవెంట్స్ కోఆర్డినేటర్ డా. అరుణబాల కల్చరల్ కోఆర్డినేటర్ అరుణకుమారి మరియు ఈ సి ఈ విభాగం ఆచార్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలి.

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామంలో ఎవరైనా బాల్యవివాహాలు జరిపితే కఠినంగా చర్యలు తీసుకోవడమే కాక వారిపై కేసులు బనాయిస్తారని అలాంటివి జరిగితే వైద్యశాఖ శ్రీ సంక్షేమ శాఖకు తెలియజేయాలని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించారు. మంగళవారం వెంకట గారి పల్లి సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సం లోపు వయస్సున్న బాలికలకు లేదా 21 సం లోపు వయస్సు గల బాలురకు చేసే వివాహాన్ని " బాల్య వివాహం " అంటారు. చట్ట రీత్యా ఇది నేరమైనప్పటికీ , మన దేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆచారం ఇంకా కొనసాగుతూనే ఉంది. బాల్య వివాహాల వల్ల బాలికల శరీరం గర్భం దాల్చుటకు సిద్ధం గా వుండదని. దీనివల్ల తల్లి బిడ్డల మరణాలు సంభవించే ప్రమాదం వుందని. రక్త హీనత వంటి సమస్యలు వస్తాయని, చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు పడటంతో పిల్లలు మానసిక ఆందోళనకు గురి అవుతారని వివరించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ - టి. లక్ష్మి దేవమ్మ, సిహెచ్ఓ .శివరామ్, సూపర్ వైజర్ లు , చంద్రకళ , బీవీ రమణ, అంగన్వాడీ కార్యకర్త - అరుణ,ఈశ్వరమ్మ , ఆశా కార్యకర్త లక్ష్మి దేవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెకు సిపిఐ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. గుంతకల్లు పట్టణంలోనే బీటీ పకీరప్ప భవన్ నందు సిపిఐ నాయకులు బుధవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి గోవింద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, జిల్లా సమితి సభ్యులు మహేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కేంద్రం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందనీ, ఏప్రిల్ నెల నుంచి అమలు పరచాలని యోచిస్తుందినీ తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, 90 శాతం సబ్సిడీతో పనిముట్లు, ఎరువులు వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిని రద్దుచేసి దాని స్థానంలో జి రామ్ జి పథకాన్ని తీసుకురావడం జరిగింది, పథకాన్ని పేరు మార్చు చేయరాదనీ పేర్కొన్నారు. గత సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారనీ, నేడు జరగబోయే సార్వత్రిక సమ్మెకు 30 కోట్లు మంది కార్మికులు పాల్గొంటున్నట్లు తెలిపారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి ఈ సమ్మె వల్ల 600 పై జిల్లాలలో ప్రభావం చూపబోతుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, మండల కమిటీ సభ్యుడు సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.




## నేడు పుట్టపర్తి సహకార సంఘంలో యూరియా పంపిణీ..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి సహకార సంఘం కార్యాలయం నందు గురువారం యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని పుట్టపర్తి సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరాముడు తెలిపారు. పుట్టపర్తి సహకార సంఘం పరిధిలోని అర్బన్ ప్రాంతాలకు చెందిన రైతులు యూరియా కొరకు పట్టాదారు పాసుపుస్తకం, వన్ బి, ఆధార్ కార్డు ను తెచ్చుకోవాలన్నారు. ఒక్కొక్క రైతుకు రెండు బస్తాలు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యార్థులకు అన్నదానం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ .పర్సన్. డా.ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు బుధవారం అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు సాయి వర్షిని పుట్టినరోజు సందర్భంగా ఆమె తండ్రి జనార్ధన్ రెడ్డి, తల్లి సునీత, నాయనమ్మ లక్ష్మీనారాయణమ్మ, తాత ఆదినారాయణ రెడ్డి, వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారు. విద్యార్థులకు అన్నదానంతో పాటు ఒక బియ్యం ప్యాకెట్, బిస్కెట్లు, చాక్లెట్లు ఇచ్చి, అలాగే అవగాహన కార్యక్రమాన్ని నిర్మలమురళి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పెరుగుదలకు కార్యాచరణ నిర్వహించాలి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, వయస్సుకు తగ్గ ఎత్తులేని పిల్లల కోసం మరియు ఎత్తు పెరుగుదలకు అవసరమైన కార్యాచరణలు నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అంగన్వాడి సిబ్బందికి సూచించారు. బుధవారం పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని బ్రాహ్మణపల్లి -2 అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని ప్రీ స్కూల్ కు హాజరైన 8 మంది పిల్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోషణ ట్రాకర్ యాప్ లో పిల్లల గ్రోత్ చార్ట్ ను తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న గుడ్డు నాణ్యతను , రంగు మరియు పరిమాణాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో తాగునీటి సరఫరా, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## చెన్నేకొత్తపల్లి గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా చైర్మన్ వడ్డే వెంకట్



**చెన్నేకొత్తపల్లి: (మేజర్ న్యూస్)** ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ వడ్డే వెంకట్ బుధవారం చెన్నేకొత్తపల్లి శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రంథాలయంలోని వసతులు, పుస్తకాల లభ్యత మరియు రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**రికార్డుల పరిశీలన:** పాఠకుల హాజరు, మెంబర్‌షిప్ వివరాలను అధికారి జయరాంను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

ఘన సన్మానం: చైర్మన్ వడ్డే వెంకట్ మరియు కార్యదర్శి కమ్మన్నను గ్రంథాలయ సిబ్బంది మరియు స్థానిక కూటమి నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**చైర్మన్ వడ్డే వెంకట్ గారి కీలక ప్రకటనలు:** విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు:

**ఆధునీకరణ:** జిల్లాలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాలను గుర్తించి, వాటిని ఆధునీకరించాలని కార్యదర్శి కమ్మన్నకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

**లైబ్రరీ సెస్ వసూలు:** మున్సిపాలిటీలు, పంచాయతీల నుండి రావాల్సిన కోట్లాది రూపాయల బకాయిలను వసూలు చేసి, గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు.

**నిరుద్యోగులకు అండ:** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కోసం నూతన సిలబస్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్ మరియు తాగునీరు వంటి వసతులు తక్షణమే కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ కు ఘన నివాళులు

**మడకశిర మేజర్ న్యూస్ :** భారతమాతకు అంకితమైన మహానేత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు, మడకశిర సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితమంతా దేశ సేవకే అంకితం చేశారన్నారు. చిన్ననాటి నుంచే అనేక కష్టాలు ఎదురైనా, దేశభక్తి మరియు సమాజ సేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ఎప్పుడూ తగ్గలేదన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా దేశ రాజకీయాల్లో సాంస్కృతిక విలువలు, జాతీయత, సమగ్ర అభివృద్ధి అనే సిద్ధాంతాలను ప్రవేశపెట్టారన్నారు.. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన "అంత్యోదయ" మరియు "ఏకాత్మ మనవతా సిద్ధాంతం" భారతదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచాయని, సమాజంలో చివరి వ్యక్తి అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన నమ్మకమన్నారు.. పేదలు, రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల కోసం ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరవలేనివన్నారు. దేశ సేవే ధర్మమని భావించి, వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా దేశం కోసం కష్టపడ్డ మహానుభావుడన్నారు. 1968లో అనుమానాస్పద పరిస్థితుల్లో ఆయన ప్రాణత్యాగం చేశారని, దేశం కోసం జీవించి, దేశం కోసం ప్రాణం అర్పించిన గొప్ప దేశభక్తుడుగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. మనమందరం ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమాజ సేవ, దేశ సేవ చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులు అర్పిద్దామన్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు, ప్రతి పౌరుడు ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు.

# సబ్సిడీ పథకాలు సకాలంలో రైతులకు చేరాలి..

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** రైతులకు అందాల్సిన అన్ని సేవలు మరియు సబ్సిడీ పథకాలు సకాలంలో చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి తన ధాన్య కృషి యోజన పథకంపై వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మరో రెండు నెలల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ పోషకాలు అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా పిఎండిఎస్ విధానంలో తొలకరి వర్షాలకు ముందుగానే విత్తనాలు సిద్ధం చేయాలన్నారు.ప్రతి రైతు సూక్ష్మ పోషకాలను వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నాణ్యమైన మరియు అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఆచరిస్తున్న మంచి యాజమాన్య పద్ధతులను చిన్నచిన్న వీడియోల రూపంలో ఇతర రైతులకు చేరవేసి, వాటిని విస్తృతంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన ఉత్పత్తులు పండించడం మాత్రమే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి ఎఫ్ పిఓ ల ద్వారా మార్కెటింగ్ చేపట్టాలన్నారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులు, గ్రాఫ్టింగ్ వంటి నైపుణ్య విధానాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి శాఖ తమ విభాగాల్లో అమలవుతున్న ఉత్తమ యాజమాన్య పద్ధతులను జిల్లాలోని రైతులందరికీ తెలియజేసి, వాటిని ఆచరణలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఉద్యాన అధికారి చంద్రశేఖర్, ఏపీ ఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్, పట్టు పరిశ్రమ అధికారి శోభారాణి, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, సహకార శాఖ అధికారి కృష్ణా నాయక్, నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, నీటిపారుదల శాఖ అధికారి గంగాధర్, జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ గీతమ్మ, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై పోస్ట్ కార్డులతో నిరసన

### మడకశిర యుటిఎఫ్

**మడకశిర: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగుల పి ఆర్ సి కమిషన్ చైర్మన్ ను నియమిస్తూ, 29% ఐ ఆర్ ప్రకటించాలని, స్థానిక పట్టణంలో ఉన్న తపాలా కార్యాలయం వద్ద మడకశిర యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై పోస్ట్ కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలపై మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. మాలింగప్ప,జోగప్ప ఆధ్వర్యంలో 500 పోస్ట్ కార్డులను తపాలా కార్యాలయం వద్ద ఉన్న పోస్ట్ బాక్స్ లో వేయడం జరిగింది.. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కే భూతన్న, జిల్లా కార్యదర్శి డి నరసింహప్ప మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వం అని నిరూపించుకోవాలంటే 12వ పి ఆర్ సి కమిషన్ చైర్మన్ ను నియమిస్తూ, 29%ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలన్నారు. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు ప్రభుత్వం రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు.సీపీస్ ను రద్దు చేసి 57 ప్రకారం 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారికి ఓ పి ఎస్ ను అమలు చేయాలన్నారు. హెల్త్ కార్డులు ,మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వీటిపై నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు పోస్ట్ కార్డులను పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జయమ్మ,.నరసింహమూర్తి, నంజప్ప, సూర్య ప్రకాష్,ఓబుల కృష్ణ ఆంజనేయులు, సత్యనారాయణ చారి తదితరుల్లు పాల్గొన్నారు.



## సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలోనే మూడో వార్డు నందు గల మిల్లు స్కూల్ నందు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, పట్టణ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సూచనలతో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేతలు డాక్టర్ పత్తి హిమబిందు, డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సీనియర్ టిడిపి నాయకులు లాయర్ ప్రతాప్ నాయుడు అధ్యక్షత వహించారు.



దాదాపు 200 మందికి షుగర్, బిపి లాంటి పరీక్షలు చేసి ఉచితంగా దాదాపు 15 రోజులకు సరిపడా మందులను ఇచ్చినట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ.. దాదాపు గుంతకల్లు పట్టణంలోని ప్రతి వార్డు నందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు. డాక్టర్ జి.ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంవత్సరంలో రెండుసార్లు షుగర్, బిపి లాంటి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలను చేస్తున్న సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ వారికి అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. లాయర్ ప్రతాప్ నాయుడు స్థానిక నాయకులు బలరాజు డాక్టర్ల దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ప్రవీణ్ కుమార్, కోదండ రామస్వామి చైర్మన్ లోకేంద్రనాథ్, పట్టణ టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, గోవిందరాజులు, కదిరప్ప, అశోక్, మోషే, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయకు నివాళులర్పించిన బిజెపి నేతలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమర్పణ దివాస్ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ,రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి హాజరై దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలను, చరిత్రను వివరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి బిజెపి నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు , జిల్లా యువమోర్చా అధ్యక్షులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు, వివిధ బాధ్యతలో ఉన్న ముఖ్య నాయకులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.







## మడకశిరలో దామోదరం సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి



**అగళి మేజర్ న్యూస్:** ఈనెల 14 శనివారం నాడు మడకశిర లోని ఆర్టిఓ కార్యాలయం సర్కిల్ నందు మడకశిర నియోజకవర్గం మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో భారతదేశంలోనే దళిత (మాల) మొట్టమొదటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మాల సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి. బ్యాడిగె ర గ్రామానికి చెందిన భరత్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలోని అగళి, రొల్ల,గుడిబండ, అమరాపురం,మడకశిర మండలాల్లోని మాల సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా మాల సమాజానికి చెందిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్ అమలుతోపాటు ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభ్యున్నతి కోసం పాటుపడి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని మడకశిరలో జరిగే ఆ మహనీయుడి విగ్రహ ప్రతిష్టాపనకు జిల్లా నలుమూలల నుంచి మాల సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అగళి మండలం పి బ్యాడిగె ర గ్రామానికి చెందిన భరత్ కోరారు.

## సైబర్ సెక్యూరిటీ

# ఏఐ ఎకానమీపై శిక్షణ..

### ఉద్యోగ అవకాశాలను వివరించిన విసి ఆచార్య సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల సి ఎస్ ఈ విభాగం సెమినార్ హాలులో సైబర్ సెక్యూరిటి.. ఏ ఐ ఎకానమీ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం ను మైక్రో సాఫ్ట్ వారు కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటి లో భాగంగా రోమన్ టెక్నాలజీస్, ట్రిబుల్ ఐటీ లక్నో, ఈ వై గ్లోబల్ లిమిటెడ్ వారి భాగస్వామ్యంతో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని, ఈ ప్రారంభ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు హాజరై, మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీ తో పాటు భవిష్యత్ లో క్వాంటం సైబర్ సెక్యూరిటి లో కుడా మంచి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇదే విధమైన మైక్రో సాఫ్ట్ మూడు నెలల ట్రైనింగ్ సర్టిఫికేట్ కావాలంటే శిక్షణ సంస్థలు అయితే పది వేల రూపాయలు కంటే ఎక్కువ కర్చు అవుతుందని అదే మన యూనివర్సిటీ, ప్రవేట్ కళాశాలల విద్యార్థులకు కూడా పూర్తి గా ఉచితంగా శిక్షణ ఇస్తూ సర్టిఫికేట్ ఉచితంగా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశం మన ముంగిటికి వచ్చిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరు చక్కగా ఉపయోగించుకొని మంచి కంపనీలు అయిన గ్లోబల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ నిపుణుల కొరత చాల ఎక్కువ ఉందని, కాబట్టి ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, భవిష్యత్ లో వీళ్ళకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోహెల్ సిద్ధికి మాట్లాడుతూ.. మైక్రో సాఫ్ట్ వారు ఈ అవకాశాన్ని పూర్తి గా ఉచితంగా విద్యార్థులకు అందరికి అందిస్తున్నారని, ఇందులో భాగంగా సైబర్ సెక్యూరిటీ, ఏ ఐ శిక్షణ తో పాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కుడా కల్పిస్తామని తెలిపారు. ఈ ట్రైనింగ్ శిక్షణ ప్రోగ్రాం మూడు నెలల పాటు జరుగుతుందని, ఈ అవకాశాన్ని తప్పకుండా విద్యార్థులు అందరు ఉపయోగించు కొని మంచి మంచి కంపెనీలలో గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బి. శోభా బిందు, హెచ్ ఓ డి ఆచార్య ఆర్.రాజశేఖర్, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి. దిలీప్ కుమార్, సి ఎస్ ఈ విభాగం ఆచార్యులు, రోమన్ టెక్నాలజీ నుంచి డైరెక్టర్ రక్షిత్, ట్రైనింగ్ భాగస్వాములు, ఈ వై గ్లోబల్ లక్నో ప్రతినిధులు, మైక్రో సాఫ్ట్ కంపెనీ వారు, సి ఎస్ ఈ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగాల ద్వారా వినూత్న ఆలోచనలు

### – జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్



**రాప్తాడు మేజర్ న్యూస్:** సైన్స్ ప్రయోగాల ద్వారా విద్యార్థులలో వినూత్న ఆలోచనలు ఆవిష్కృతం అవుతాయని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యురేకా సైన్స్ ఎక్స్ పో-2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్లో మండల విద్యాధికారి పి.మల్లికార్జున చేత విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే సైన్స్ ప్రయోగాలు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణించవచ్చని అలా చేయడమే జెవివి లక్ష్యం అని అన్నారు. యురేకా ఎక్స్ పో కార్యక్రమం ద్వారా ఇన్నోవేషన్ టెక్నాలజీ, పర్యావరణ, వ్యవసాయం, అపోహాలు శాస్త్రీయ వివరణ అనే అంశాలపై నో కాస్ట్ లో కాస్ట్ తో విద్యార్థులు ప్రయోగాలు చేసి వాటికి సంబంధించిన వీడియోలను జెవివి రాష్ట్ర కార్యాలయానికి మార్చి 8 లోపల పంపాలని ఆయన తెలిపారు. ఫిబ్రవరి మాసం సైన్స్ మాసమని అందుకు విద్యార్థులు ప్రతిరోజు ఏదో ఒక కొత్త ప్రయోగాన్ని చేయాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి దేవి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సమస్త శక్తులకు మూలం

### విద్యార్థులందరూ ప్రకృతితో ఉండాలి
### ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి పట్టణంలోని చిన్నపల్లి స్కూల్ విద్యార్థులకు మనిషిలో ఉన్న శక్తులను ఎలా నిర్వహించాలి ప్రత్యేకమైన శక్తులను ఎలా పొందాలి తద్వారా ఐక్యూ ఎలా పెంచుకోవాలి అన్న అంశంపై ప్రత్యేక కార్యక్రమం పాఠశాల హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగాలంటే అన్నింటికంటే మూలం ప్రకృతిలోని శక్తులను ప్రాణయామం ద్వారా



స్వీకరించి తద్వారా మేధస్సు పెంచుకొని వచ్చిన శక్తిని అనవసరమైన కార్యాలకు ఖర్చు చేయకుండా తన గమ్యమైన చదువు కోసం కేటాయించాలని తెలియజేశారు. ఒకే స్కూల్లో ఒకే మాస్టారు చేత చదువు చెప్పించుకుని ఒకే భోజనం ఒకే ప్రాంతంలో ఉన్న విద్యార్థులలో ఫస్ట్ క్లాసు లాస్ట్ క్లాసు అన్న తేడాలు ఎందుకు వస్తున్నాయో తమరే గమనించాలని వారు వివరించారు. మీరందరూ దేవతల చేత పంచభూతముల చేత నవగ్రహముల చేత సేవింపబడుతున్న వ్యక్తులని గుర్తించి పరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని గాలిని నీళ్లను సేవించి జీవిస్తూ తమ సమయాన్ని జ్ఞానాన్ని వృధా చేయరాదని కోరారు కనుకనే ప్రతి విద్యార్థి మొక్కలు నాటి ఉన్న వాటిని రక్షించి అడవులు కాలిపోకుండా ప్రకృతితో సహవాసం చేస్తే దివ్య శక్తులు పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు నారాయణస్వామి, మోహన్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ చైర్మన్ ను నియమిస్తూ... 29% ఐఆర్ ప్రకటించాలి

### పోస్ట్ కార్డ్స్ ఉద్యమం ప్రారంభించిన ఉపాధ్యాయులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలపై జిల్లా కార్యదర్శి మురళి జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ క్రిష్టప్ప ఆధ్వర్యంలో 300 పోస్ట్ కార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రికి గోరంట్ల తపాలా కార్యాలయం బాక్స్లో వేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వం అని నిరూపించుకోవాలంటే 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ ను నియమిస్తూ, 29% ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలన్నారు. మేము 57 ప్రకారం 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారికి ఓపిఎస్ ను అమలు చేయాలి, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వీటిపై నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోస్ట్ కార్డులను పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలాధ్యక్షులు చాంద్ భాషా, ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ట్రెజరర్ రామకృష్ణ, శ్రీధర్ రావు, ఆంజనేయులు, రామాంజనేయులు, క్రిష్టప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## జరుట్ల రాంపురంలో మహాశివరాత్రి ఉత్సవాలు

### 15వ తేది పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం
### 16వ తేదీ జరుట్ల రామలింగేశ్వరుని రథోత్సవం



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని జరుట్ల రాంపురం రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లా దేవాదాయ శాఖ అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్ జరుట్ల రామలింగేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఈవో అంగదాల కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. స్వస్తిశ్రీ నామ సంవత్సరం మాఘ బహుళతురయోదశి ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం నుండి పాల్గుణ శుద్ధ పాడ్యమి ఫిబ్రవరి 17వ తేదీ మంగళవారం వరకు దక్షిణ కాశి శ్రీజరుట్ల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగాలన్నారు. 15వ తేదీ ఆదివారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, 16వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు జరిగే స్వామి రథోత్సవానికి అవసరమైన ముందస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామ సర్పంచ్, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలతో జిల్లా దేవాదాయ శాఖ అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్ మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. అందరి సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# జేసీ అంటే ఒక సింహగర్జన...

### ఆయన పాలన లో క్రమశిక్షణ, సమానత్వం, అభివృద్ధి సిద్ధాంతాలు
### జేసీ వెంటే నా ప్రయాణం..
### గయాజ్ బాషా మున్నా
### వైసీపీని వీడి టిడిపిలో చేరిన మున్నా

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** జెసి అంటే ఒక సింహ గర్జన అని మైనారిటీ నాయకులు గయాజ్ భాషా మున్నా అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీ వీడి



టిడిపి పార్టీలో చేరారు. ముందుగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి పట్టణంలోని మున్నా నివాసానికి చేరుకున్నారు. మున్నా, ముస్లిం సోదరులు, మైనారిటీ నాయకులతో కలిసి జెసికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి టిడిపి పార్టీ కండువా మున్నా కు కప్పి పార్టీలోకి సగర్వంగా ఆహ్వానించారు. అనంతరం మున్నా మాట్లాడుతూ.. ఆయన అభివృద్ధి జాడలో నా ప్రయాణం సాగుతుందని తెలిపారు. ఆయన పాలనలో క్రమశిక్షణ, సమానత్వం, అభివృద్ధి, సిద్ధాంతాలుగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, జెసి పవన్ కుమార్ రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని పట్టణాభివృద్ధి, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షె క్షావలి, మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, మైనారిటీ నాయకులు అయుబ్ భాష, నియాజ్ భాష, టిడిపి కౌన్సిలర్లు, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం 2026 సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ బుధవారం తన ఛాంబర్ లో సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి అంశాలను తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎస్టీ ఎస్టీ ఉద్యోగులకు రానున్న బదిలీలలో ఫోకల్ పాయింట్స్ ( ప్రాధాన్యత గల పోస్టులలో ) పోస్టింగ్ ఇవ్వాలని,నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు పోటీ పరీక్షలలో కోచింగ్ ఇచ్చే స్టడీ సర్కిల్ గత 15 సంవత్సరాల నుంచి అనంతపురంలో మూసివేయబడిన స్టడీ సర్కిల్ ను పునర్ ప్రారంభించాలని, ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాబోయే కాలంలో విడుదల చేస్తున్న ఉద్యోగ ప్రకటనలకు అనుగుణంగా వివిధ కోచింగ్ కార్యక్రమాలను చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నుంచి ఉపయోగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు సోమశేఖర్, సలహాదారుల సుబ్బన్న, సభ్యులు సుగప్ప, సూపరింటెండెంట్ యోగేశ్వరి, డాక్టర్ సైదన్న, ఏబీసీడబ్ల్యు ఓ సుభాషిని, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లలిత, జేఎన్టీయూ అనంతపురం ఇంజనీర్ శ్యాంబాబు, విద్యుత్ అధికారి జయప్రకాష్ పాల్గొన్నారు.



# బూదగవిలో బాల్య వివాహాలపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆడపిల్ల అన్న వివక్ష చూపకుండా ఆడ, మగ ఇద్దరు సమానం అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు. వెంకటరమణ తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూదగవి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో బాల్య వివాహాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ మాట్లాడుతూ బాలికలు లింగ, విద్య, పోషణ, వైద్యం అన్ని విషయాలలో వివక్షకు గురవుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే మూఢనమ్మకాలు, అపోహల కారణంగా స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నట్లు తెలిపారు. దీనికి తోడు స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడబిడ్డని తేలితే వెంటనే అబార్షన్లు చేసి స్త్రీల భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకన్నా, అలాంటివి ప్రోత్సహించినా గర్భస్థలింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994 ప్రకారం వారు శిక్షార్హులని హెచ్చరించారు. సమాజంలో బాల్యవివాహాలు అత్యంత ప్రమాదకరమని, బాల్య వివాహాలతో టీనేజ్ లో గర్భం దాల్చడమే కాకుండా, మాత శిశు మరణాలు సంభవిస్తాయని సూచించారు. ఆడపిల్లల్లో అక్షరాస్యత పెరిగినప్పుడే కొంత వరకు వివక్ష తగ్గుతుందని హితువు పలికారు. ఆడపిల్లలు పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదివిద్దాం, గౌరవిద్దాం అనే నినాదంతో ముందుకెళ్లాలని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజేశ్వరి, అరుణ, ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాద్ రావు, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం మంజుల, అంగన్వాడి కార్యకర్తలు పుష్పావతి, ఉలిగేశ్వరి, సచివాలయ మహిళా పోలీస్ రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, లాల్ బి గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రారంభానికి నోచుకోని రైతు భరోసా కేంద్రం

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం కందేపల్లి గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభానికి నోచుకోకపోవడంతో అప్పుడే శిథిలావస్థకు చేరుకుంది. రైతు భరోసా కేంద్రం ముందు భాగాన పాలిష్ బండలను కొంతమంది పోకిరి రాయుళ్ళు తొలగించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సంబంధిత అధికారులు ప్రారంభోత్సవం చేయడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. దీంతో రాత్రిపూట తాగుబోతులకు నిలయంగా మారిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించవలసిన అవసరం ఎంతైనా ఉంది.



# మలెమ్మను దర్శించుకున్న మెట్టు విశ్వనాథరెడ్డి

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం యువనేత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ రెడ్డి బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామం మలేమ్మ జాతరలో పాల్గొని బుధవారం మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజినేయులు, మండల నాయకులు వైఎస్ఆర్సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** –శ్రీ సత్య సాయి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, పరిపాలన అంశాలపై శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లతోపాటు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ క్లైమేడ్ డిపాజిట్లు, ప్రతికూల వార్తలు, ప్రజాసానుకుల అభిప్రాయం, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, పీఎం ఎఫ్ఎంఈ, గృహ నిర్మాణ, పీఎం సూర్య ఘర్, స్వర్ణ పంచాయితీ, అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు మరియు విద్యుత్ సౌకర్యాలు, ఈపిటిఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, పారదర్శకత, బాధ్యతాయుత విధానం పాటించాలని, ప్రజల ఫిర్యాదులను సమయానికి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల బలోపేతం, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, గృహ నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలను తక్షణమే పరిష్కరించి నియమిత కాల వ్యవధిలో జిల్లా పరిపాలనకు నివేదికలు సమర్పించాలన్నారు.



# సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఖజానా ఉద్యోగుల సంఘం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** భారత దేశ సార్వత్రిక సమ్మె కు మద్దతు, ఖజానా ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏపీఎన్జిజిఓ కంబదూరు ప్రధాన కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి, భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12, 2026న జాతీయ సార్వత్రిక సమ్మె జరుగుతున్నది. అలాగే అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఈ సమ్మెకు మద్దతు ప్రకటించి, అనుబంధ సంఘాలన్నీ సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చినారు. రాష్ట్ర ఏపీఎన్జిజిఓ లు సంఘ ఆదేశాల మేరకు సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేయుచున్నామన్నారు. ఈ సందర్భంగా వారు నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ పిఎఫ్ఆర్డిఏ చట్టం రద్దు, పెండింగ్ బకాయిల చెల్లింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు, పి ఎస్ యు లు మరియు సొసైటీలకు 62 ఏళ్లకు పదవీ విరమణ, సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో 57అమలు వంటి డిమాండ్లను తెలిపారు. అనంతరం అధ్యక్షులు ఉమా మహేశ్వర్, తదితరులు సంఘీభావం ప్రకటించారు.



# కుమార్తె పెళ్లికి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించిన పొగాకు రామచంద్ర

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** బుధవారం నాడు తాడేపల్లి క్యాంపస్లో పొగాకు రామచంద్ర తన కుమార్తె పెళ్లికి ఆహ్వాన పత్రికను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందజేసి పెళ్లికి రావాలని కోరారు.



# డి గ్రేడ్ విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు


**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని పదో తరగతి విద్యార్థులను ప్రధాన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ చాపిరి ఎర్రిస్వామి, ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు. బుధవారం రాగులపాడు, చిన్న హోతూర్, చాబాలలో చదివే 20 మంది డిగ్రేడ్ విద్యార్థులను రాగులపాడు ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో నమోదు చేయించారు. వీరికి నేటి నుంచి 30 రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా డి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదుకు ఇస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో వెనుకబడి డి గ్రేడ్ లో నిలిచిన విద్యార్థులను మంచి మార్కులు సాధించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎంఈఓ చాపిరి ఎర్రిస్వామి, ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు.



# రేపు కొత్తగిరిలో మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన : ఆలయ నిర్మాణ కర్త

**హాజరవుతున్న అతిరథ మహారథులు..**
**దేవాలయ నిర్మాణ కర్త పరిటాల సుధాకర్**

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని కొత్తగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఈనెల 13వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ నిర్మాణ కర్త పరిటాల సుధాకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాపన మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారము నుంచి నాలుగు రోజులపాటు భక్తి శ్రద్ధల మధ్య విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఆధ్యాత్మిక ప్రతిష్టాపన కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు కొత్త గిరి గ్రామం నుంచి హాజరవుతుండగా, ప్రధానంగా కర్ణాటక ప్రాంతం నుంచినే కాకుండా, చుట్టుపక్కల గ్రామస్తులు సైతం అమ్మవారి ఉత్సవాలను తిలకించడానికి విశేషంగా తరలివస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం మహాగణపతి హోమం, గోపూజ, పుణ్యాహవాచనం, అఖండదీప ప్రజ్వలనం, తదితర పూజా కార్యక్రమాలు భక్తాదుల మధ్య వేద పండితులు నిర్వహించారు. 12వ తేదీన కాల కళచార్చన, మహాగణపతి హోమం, మూలమంత్ర జపములు, సూతత్రయ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పండితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు చిన్న రాయుడు, ఆదెప, ఎల్ఐసి వెంకటేష్, శ్రీధర్ నాయుడు నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





**ముఖ్య అతిథులుగా పలువురు హాజరు...**

మారెమ్మ దేవత ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని 13వ తేదీన ప్రతిష్టాపనకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్ప, హిందూపురం ఎంపీ పార్థసారథి, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ తదితరులు హాజరవుతున్నట్లు ఆలయ నిర్మాణ కర్త పరిటాల సుధాకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి భారీ ఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆయన కోరారు.

# శివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన కంబదూరు మండల ప్రజలు

**పురాతన చోళ రాజుల కాలంలో మల్లేశ్వర స్వామి ఆలయం**
**61వ శివ పంచాక్షరి మహోత్స వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు**
**శివరాత్రికి ముస్తాబవుతున్న మల్లేశ్వర స్వామి ఆలయం**





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** చోళ రాజుల కాలంలో అతి పురాతన దేవాలయాలలో ప్రసిద్ధిగాంచిన మల్లేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎస్ఆర్సి చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ ను ఆలయ కమిటీ సభ్యులు, మండల ప్రజలు ప్రజా వేదికలో బుధవారం ఆహ్వానించారు. 61ఏళ్లు వైభవం ఆరు దశాబ్దాలు పైగా నిరంతరాయంగా శివ పంచాక్షరి మహామంత్ర సప్తాహం జరుపుకుంటూ, ఈ సంవత్సరం 61 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మల్లేశ్వర స్వామి ఆలయంలో భారీ ఏర్పాట్లతో పాటు, భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక వేడుకలకు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు భక్తాదులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనటానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబును మహాశివరాత్రి సందర్భంగా మల్లేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించబోయే వేడుకలకు ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ క్రీస్తు శకం పూర్వకాలంలో చోళ రాజులు స్థాపించిన మహా మల్లేశ్వర స్వామి ఆలయం ఎంతో శక్తివంతమైనదని, మల్లేశ్వర స్వామి ఆలయానికి మూడు రాష్ట్రాల నుండి ప్రజలు దర్శనానికి వస్తున్నారని, ఇలాంటి అపూర్వమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడానికి నాకు ఎంతో ఆసక్తికరమైన విషయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాశివరాత్రి వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలకు భక్తులకు ప్రముఖులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి మహాశివరాత్రి పుణ్య కార్యక్రమాన్ని జయభేరి కలిగించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కొరకే ప్రత్యేక తరగతులు

**మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున**

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా వందరోజుల ప్రణాళికను అమలు చేయడం జరుగుతుందని, అక్కడికి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ విధానంలో పునఃశ్చరణ తరగతులను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 30రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా చదువులో వెనుకబడిన సీ గ్రేడ్ డి గ్రేడ్ పిల్లలకు ప్రత్యేక తరగతుల్లో భాగంగా రెసిడెన్షియల్ విధానంలో అన్ని మండల కేంద్రాల్లో కస్తూర్బా పాఠశాలలు బీసీ హాస్టల్ వంటి రెసిడెన్షియల్ విధానం గల పాఠశాలలో అలాంటి విద్యార్థులకు ప్రత్యేక వసతులను ఏర్పాటు చేసి ప్రత్యేక తరగతులను నిరంతరం మానిటరింగ్ చేయించడం చదివించడంతో ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నేమకల్లు గ్రామంలో పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులు ఇళ్ల వద్దకు ప్రధానోపాధ్యాయులు అనిల్ మరియు ఇతర పాఠశాల సిబ్బంది ఎంఈఓ కార్యాలయ సిబ్బంది అమరేష్, ఇస్మాయిల్, రామాంజనేయులు, గ్రామంలో పర్యటించి తల్లిదండ్రులకు విద్యార్థులకు నచ్చజెప్పడం జరిగింది. అదేవిధంగా బుధవారం పలు పాఠశాలల నుండి విద్యార్థులను బొమ్మనహాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో రెసిడెన్షియల్ కోర్సులో భాగంగా విద్యార్థులను చేర్పించడం జరిగిందన్నారు.



# మాకొడికి తాండా బిడ్డ... పాఠశాలకు అండ

**మాకొడికి పాఠశాలకు మహేష్ నాయక్ రూ.50వేలు భారీ విరాళం**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగంలో స్థిరపడిన వారు తమ గ్రామానికి అండగా నిలిస్తే ఆ ఊరి ముఖచిత్రమే మారుతుంది. సరిగ్గా అదే బాటలో నడుస్తున్నారు మాకొడికి తాండాకు చెందిన మహేష్ నాయక్. ?ప్రస్తుతం హిందూపురంలో హార్టికల్చర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మహేష్ నాయక్, తన గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం పెద్ద మనసుతో స్పందించారు. పాఠశాల అవసరాల నిమిత్తం మొత్తం రూ. 50,000లు విరాళాన్ని ప్రకటించారు. ?మహేష్ నాయక్ ప్రకటించిన విరాళంలో మొదటి విడతగా రూ. 30,000లు మొత్తాన్ని ఆయన తండ్రి శంకర్ నాయక్ పాఠశాలకు అందజేశారు. ఉపాధ్యాయులు మరియు గ్రామస్తుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి ఈ మొత్తాన్ని అందించారు. ?మిగిలిన రూ. 20,000ల మొత్తాన్ని కూడా రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధి పనుల కోసం అందజేస్తామని మహేష్ నాయక్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సామాజిక బాధ్యతతో సొంత ఊరి బడికి సాయం చేస్తున్న మహేష్ నాయక్ ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.





# విద్యార్థుల భవిష్యత్తు కోసం మాకొడికి గ్రామానికి చెందిన చిరంజీవి గొప్ప సంకల్పం... రూ.20వేలు విరాళం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మాతృభూమిపై మమకారం, చదువుకున్న పాఠశాల పట్ల కృతజ్ఞత చాటుకున్నారు మాకొడికి గ్రామస్థుడు చిరంజీవి. ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడి ఉద్యోగం చేస్తున్నప్పటికీ, తన సొంత ఊరి అభివృద్ధిని మరువకుండా ఆయన అందించిన సాయం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ?ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ బాల్య మిత్రుడైన చిరంజీవి గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందించారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపు తో పాఠశాలలోని వసతుల మెరుగుదలకై రూ. 20,116లు ఫోన్ పే ద్వారా అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రేరణ పొంది, మిత్రుడికి తోడుగా నిలబడాలనే ఉద్దేశంతో చిరంజీవి ఈ నిర్ణయం తీసుకున్నారు. ?ఈ సందర్భంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు గ్రామస్థులు చిరంజీవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చేస్తున్న ఈ సాయం మరికొందరికి స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సుజ్‌లాన్.. సాహస్ ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో సుజలాన్ ఫౌండేషన్ మద్దతుతో సాహస్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె కేంద్రంలో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి వద్ద వ్యర్థాల వర్గీకరణ (తడి మరియు పొడి) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వ్యర్థాలను పంచాయతీ వాహనానికి అప్పగించాలి అని సూచించారు. కార్యక్రమంలో వేస్ట్ సేగిరిగేగేషన్ గేమ్ మరియు తడి చెత్త మరియు పొడి చెత్త గురెంచి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో తడి (వెట్) మరియు పొడి (డ్రై) వ్యర్థాలను విడిగా సేకరించడం వల్ల తడి వ్యర్థాలు కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా ఉపయోగపడతాయి. పొడి వ్యర్థాలు రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగం చేయవచ్చని వివరించారు. అలాగే మిశ్రమ వ్యర్థాలను ఇవ్వడం వల్ల, రోడ్డు పక్కన చెత్త కుప్పలు ఏర్పడి దుర్వాసన వస్తుంది. దోమలు, ఈగలు, ఎలుకలు వంటి పీడకాలు పెరిగి సంక్రమణ వ్యాధులు వ్యాపిస్తాయి. పర్యావరణ కాలుష్యం మరియు భూగర్భజల కలుషితం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ కార్యక్రమంకు మహిళా పొదుపు సంఘ సభ్యులు సుజలాన్, సాహస్ సభ్యులు మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకటనాయుడు, పంచాయతీ సెక్రటరీ పరమేష్ మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్స్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** చిన్న తనంలోనే మహిళలకు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని కాలువపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, సుభాన్, హెచ్ఎం ఓబులేసు పాల్గొని బాల్య వివాహ ముక్తాభారత్ 100రోజుల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ చిన్న వయసులోనే చిన్నారులకు బాల్య వివాహాలు చేస్తే, అనారోగ్య సమస్యలు వస్తాయని, పుట్టిన పిల్లలు అనారోగ్యంగా పుడతారని వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు 18 నుండి 21 సంవత్సరాల తర్వాత మహిళలకు వివాహాలు చేయాలని, అలాగే బాల్య వివాహాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు. ఎవరైనా 18 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వివాహం చేస్తే వారి తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు నివాళి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీన్ దయాల్ సమర్పణ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య మహిళా మోర్చా మహిళా కమిటీ సభ్యులతో కలిసి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహనీయునికి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మృతించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### – టిడిపి నాయకులు

**పెనుకొండ, మేజర్ న్యూస్:** గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెనుకొండ పట్టణంలోని ఆల్విన్ కాలనీలో తెలుగుదేశం పార్టీనాయకులు పర్యటించారు. కాలనీ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుంచి నీరు రావడంలేదని, కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, కాలనీ లోని విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు సక్రమంగా వెలగడంలేదని, కాలనీలో పారిశుధ్యం లోపిం చిందని వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని నాయకులకు కాలనీ వాసులువిన్నవించారు. వీలైనంత త్వరగా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ శ్రీరాములు, 18 వ వార్డు ఇన్చార్జి డి.రామలింగ, ఎస్.రఘువీర చౌదరి, ఆంద్రుస్ , లైన్ మెన్ రాము, బిజెపి నాయ కులురామాంజనేయులు, హనుమంతు, చంద్ర, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బదులు స్టీల్ గ్లాసులో తేనీరు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం అరికట్టడంలో ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని ఆలోచనతో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది స్టీల్ గ్లాస్ ద్వారా తేనీరు అందించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్లాస్టిక్, పేపర్ విని యోగం వలన కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించి అధికారులు తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ కవర్లు, పేపర్ గ్లాసులు వినియోగించడం జరుగుతోంది. ఇతరులకు అవగాహన కల్పించే తామే మొదట ప్లాస్టిక్, పేపర్ కప్పుల వినియోగాన్ని అడ్డుకోవాలని ఆలోచనతో పేపర్ కప్పుల స్థానం లో స్టీల్ గ్లాసుల ద్వారా తేనీరు అందించినట్లు ఎంపీడీవో శకుంతల తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేలా సాయం అందించాలని కోరారు.

## చీకట్లో చిగుతూర్పి పాత ఎస్సీ కాలనీ



**గుడిబండ మేజర్ న్యూస్:** చిగతూర్పి ఎస్సీ కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయండి వీధిలైట్లు లేక రాత్రి విష సర్పాలు సంచరిస్తాయి రోడ్డుపై చిన్న పిల్లలు మహిళలు రాత్రి వేళలో పోవాలంటే భయపడతారు దొంగల బెడద వంటివి రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఎస్సీ కాలనీ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి మేరకు వీధిలైట్లు ఏర్పాటు చేయండి.

## బిజెపి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం

### – హాజరైన రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుడిసెల దేవానంద్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేఖర్, నాయకులు





**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని పెనుగొండ రోడ్డు వద్ద ఉన్న సుకన్య క్లినిక్ వద్ద బుధవారం సత్యసాయి జిల్లా వివిధ మోర్చాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు మడకశిర బిజెపి కుటుంబం తరపున సన్మాన కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుడిసే దేవానంద్, మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు హాజరయ్యారు. తొలుతగా వారు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యా, శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటాలకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. మధ్య తరగతి పేద ప్రజల సంక్షేమం అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం వివిధ మోర్చా లలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారందరికీ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బసవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, సత్య సాయి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు డాక్టర్ కె ఆర్ వి గుప్తా , హరి ప్రసాద్ రెడ్డి ,పసుపులేటి వెంకటేశ్వర్లు , శ్రీనివాసరెడ్డి, కృష్ణం నాయుడు, సురేష్ రెడ్డి, జై చంద్రారెడ్డి, రఘునాథ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సురేంద్ర నాయుడు, ఆకుల బాలగంగాధర్, జిల్లా సెక్రటరీలు రవి, శేఖర్, శ్రీనివాసులు, రమేష్ బస్సునేని వెంకటరామయ్య, లక్ష్మీ బాయ్, అశోక్, ఎం సెమీవుల్లా, భక్తవత్సలం నాయుడు, జిల్లా కిసాన్ ట్రెజరర్ సుదర్శన్ నాయుడు, శివకుమార్, నాగేందర్ రెడ్డి, అనిల్ కుమార్, ఓబీసీ మోర్చా గోపీనాథ్, ఎస్సీ మోర్చా కులాయప్ప,యువ మోర్చా అర్జున్ నాయక్, ఎస్టీ మోర్చా, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు, మడకశిర పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శివరామకృష్ణ, మడకశిర రూరల్ కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఎల్ఐసి రాజు, రొల్ల మండలం కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆర్ శివలింగ, ఆగలి మండలం కిషన్ మోర్చా అధ్యక్షుడు ముకుడంపల్లి రవీంద్ర, గుడిబండ మండలం కిసాన్ మోర్చా అధ్యక్షుడు బోజే గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శివమాలధారులపై లాఠీ చార్జి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లిన శివ మాలదారులపై లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మ మల్లికార్జున నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివభక్తుల పట్ల సంయమనం పాటించాలని పాటించాల్సి ఉండగా.. దాడులకు పాల్పడడం దారుణం అన్నారు. మాలధారణ చేసిన భక్తులు శ్రీశైలంలో ఇరుముడులు సమర్పిస్తారు. కానీ శ్రీశైలం భక్తులుగా మాలలు వేసినటువంటి భక్తుల మనోభావాలకు దెబ్బతీస్తూ వారి ఆత్మ గౌరవానికి భంగం కలిగిస్తూ మరి హిందువుల మనోభావాలు దెబ్బతీయడం సరైంది కాదు అన్నారు. మాలదారులకు సహకరించాల్సిన యంత్రాంగం సంయమనం కోల్పోతే ఎలా? అని గర్మా మల్లికార్జున నాయక్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.




## మార్గ నిర్దేశకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమంలో బిజెపి నేతలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నిస్వార్థపరుడు, భారతమాత ముద్దుబిడ్డ, ఏకాత్మతా మానవతా దర్శనం, అంత్యోదయ సిద్ధాంత రూపకర్త పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, గుడిసె దేవానంద్ హాజరయ్యారు. తొలుత దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాపు రామచంద్ర రెడ్డి , దేవానంద్ దీన దయాల్ ఉపాధ్యాయ చరిత్రను, ఆయన రూపొందించిన ఏకాత్మత మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాల గురించి ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 150 మంది పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో లేని సచివాలయం సిబ్బంది





**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పి. బ్యాడీ గె ర గ్రామ సచివాలయంలో సచివాలయం సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయాలనే ఏర్పాటైన గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలను ముప్పతిప్పలు పెట్టిస్తోంది. ఏ గ్రామంలోని సమస్య,ఆ గ్రామంలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయాలు పనిచేస్తున్నాయి. అయితే పి బ్యాడి గె ర గ్రామ సచివాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని గ్రామ ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం ఉదయం 12 గంటలు దాటిన సచివాలయ సిబ్బంది కనిపించడం లేదని పి.బ్యాడిగె ర గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ చదువుకోని వారు వాట్సప్ వినియోగించలేని వారంతా గ్రామ సచివాలయాలపైనే ఆధారపడుతున్నారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వము పలు సంక్షేమ పథకాలు ధ్రువపత్రాలు భూమి రికార్డులు పింఛన్లు ఆరోగ్య పథకాలు వంటి సేవలను ప్రజలకు అందిస్తోంది. అయితే కొద్ది రోజులుగా ఇక్కడ ఎలాంటి సేవలు అందడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. సేవలు ఆలస్యమవుతున్నాయని సమస్యలు పరిష్కారం కావడం లేదని వడగుంటనపల్లి గ్రామానికి చెందిన మోహన్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులు రేషన్ కార్డులో పేర్లు మార్పులు చేర్పులు కులము ఆదాయము జననం మరణం ధ్రువీకరణ పత్రాలు పింఛన్ కష్టాలు తదితర వాటి కోసం గ్రామ సచివాలయాలను ప్రజలు ఆశ్రయిస్తున్నారు. అయితే పీ బ్యాడిగెర గ్రామ సచివాలయ సిబ్బంది మాత్రం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులైన స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అమరావతిలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మ పర్వీన్ బుధవారం మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రేష్మ పర్వీన్, మైనారిటీ శాఖ మంత్రి ఎండి ఫారుక్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీధర్ చిట్టూరి తో కలసి మైనారిటీ సంక్షేమ అభివృద్ధి పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించినట్లు తెలిపారు. అలాగే 2026 సం, లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే వచ్చే రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరికీ ఇటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అస్సాన్ భాష, హజ్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడం హర్షనీయం..

### విద్యార్థులతో కలిసి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంట్రాక్టర్ శ్రీకాంత్



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యారంగంలో తీసుకొస్తున్న సమూల మార్పులు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని కాంట్రాక్టర్ సరిపుటి శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ బకాయిలను మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని విడుదల చేయించడం పట్ల విద్యార్థుల్లో హర్షం వ్యక్తమవుతోందని శ్రీకాంత్ అన్నారు. బుధవారం అనంతపురం నగరంలో విద్యార్థులతో కలిసి ఆయన నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

## టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, బకాయిలు 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలుగు యువత టిఎన్ఎస్ఎఫ్ నేతలు పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేసిన సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల లో ఒక విద్యార్థి కూడా ఫీజు బకాయిలు ఇవ్వలేదన్నారు విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థలు టీసీలు, మార్క్ మెమోలు ఇవ్వకుండా ఉన్నత విద్య చదవడానికి ఇబ్బంది గురి చేశారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యర్థించాలని కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి 4 సార్లు వాయిదా పద్ధతిలో ఫీజు బకాయిలు విడుదల చేశారని గుర్తు చేశారు. ఫీజు బకాయిలు విడుదల చేసిన మంత్రి నారా లోకేష్ విద్యార్థి నేతలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు, ఏది ఏమైనా విద్యాభివృద్ధి చెందాలంటే అది టీడీపీ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమర్ యాదవ్, తెలుగు యువత సరిపుటి శ్రీకాంత్,ఓబుల్ రెడ్డి, వరుణ్, లోకేష్, మురళి, తేజ, యోగి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




### ఓబీసీ మోర్చా సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్‌గా

## యల్లన్న గారి రామాంజనేయులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్‌గా యల్లన్న గారి రామాంజనేయులు బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం పూర్తి అంకితభావంతో కార్యకర్తలకు ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ పనిచేస్తానని ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీ నందు ఈయన బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి రాష్ట్ర, జిల్లా పార్టీ సూచన మేరకు అనేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రభాస యోజనలో భాగంగా మూడు రోజులపాటు అనంతపురం జిల్లా నందు ద్వారక మండలం నందు పర్యటించి మండల కమిటీ బూత్ కమిటీలు నిర్వహించడం జరిగింది. స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ తాడిపత్రి నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతతో 52 మీటింగ్స్ నిర్వహించడం జరిగింది. బీసీ చైతన్య సభలో ఆదోనిలో మరియు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సందర్భంలో పనిచేయడం జరిగింది. పార్టీ సూచన మేరకు ఎన్నికల సమయంలో నెల రోజులపాటు ఆదోని నందు ఉండి క్రషర్4 బాధ్యతలు తీసుకొని పనిచేయడం జరిగింది. రాష్ట్ర జిల్లా పార్టీ సూచనలు మేరకు అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. నపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యత ను అప్పగించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ కి, సంఘటన మంత్రివర్యులు మధుకర్ జీ కి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగాల గోపి శ్రీనివాస్ కి, ధర్మవరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి, ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సి. సావిత్రి కి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ సామి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, బూత్ స్థాయి బలోపేతం, కార్యకర్తల సమన్వయం ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలను ఆహ్వానించిన

## ఆలయ చైర్మన్ రమానందన్



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పి ఏ బాలాజీ కు ఆహ్వాన పత్రిక అందించారు, ఆ తర్వాత జిల్లా కేంద్రంలోని కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు ఆహ్వాన పత్రిక అందించి శివరాత్రి పండుగ రోజున లేపాక్షి ఆలయంలో జరగబోయే కార్యక్రమాలకు తప్పక హాజరు కావాలని కోరారు, అదేవిధంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను ఆహ్వానించారు,





శివరాత్రి పండుగ సందర్భంగా లేపాక్షి ఆలయానికి భక్తాదులు చాలామంది వస్తారని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన కోరడం జరిగింది, చైర్మన్ తో పాటు పాల్గొన్న ఆలయ అర్చకులు శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది , కలెక్టర్, ఎస్పీ, బాలయ్య పిఏ బాలాజీ కు తీర్థ ప్రసాదాలు అందించారు, వీరితోపాటు ఈవో నరసింహమూర్తి పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా

## సమర్పణ దివస్ కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :** భారత రాజకీయ, సామాజిక చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన అంత్యోదయ స్ఫూర్తి ప్రధాత, ఏకాత్మ మానవతా వాద సిద్ధాంత కర్త, జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు మాన్యశ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా శింగనమల మండల కేంద్రంలోని ఎఎన్ ఆర్ కాన్వెంట్ స్కూల్‌లో సమర్పణ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి, ఎస్టి మోర్చా నాయకులు యువరాజ్,నాయకులు అంజన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు హాజరై ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతా వాదం ద్వారా భారతీయ సంస్కృతి, విలువల ఆధారంగా సమగ్ర అభివృద్ధి సాధించాలనే దిశగా మార్గనిర్దేశం చేశారని తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి అనే అంత్యోదయ భావనతో పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందుండాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### మహతి సంగీత పాటశాలలో

## ఘంటసాల వర్ధంతి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఘంటసాల మాస్టార్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక రెండవ రోడ్డు లోని మహతి లలిత సంగీత పాటశాల లో పాటశాల అధినేత కె. వి. మహీధర్ ఆధ్వర్యంలో ఘంటసాల కి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభ్య గాయకులందరూ ఘంటసాల పాడిన నీలి మేఘాలలో, ఏమో ఏమో ఇది, నీ చరణ కమలాల, నన్ను దోచుకుందువటే, ఈ జీవన తరంగాలలో,



నన్ను ఎవరో తాకిరి,చెలికాడు నిన్నే పిలువ మొదలగు పాటలతో అలరించారు. కార్యక్రమంలో అధినేత మహీధర్, యం. పి. శ్రీనివాసులు, వేంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, శ్రీనివాస్, మాధవి, రాధ, నిర్మల, లలిత పాల్గొన్నారు.





## గాయపడ్డ మున్సిపల్ ఉద్యోగిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయం పనిచేస్తున్న ఉద్యోగి ఫక్రుద్దీన్ ప్రమాదవశాత్తు మంగళవారం బైకు యాక్సిడెంట్లో గాయపడ్డాడు, విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ తలారిగౌతమి సోమశేఖర్ హాస్పిటల్ వెళ్లి ఆయన్ని ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదం వివరాలు తెలుసుకొని వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది.

## పశు సంపదను పెంచడమే ప్రధాన లక్ష్యం... జిల్లా జాయింట్ డైరెక్టర్

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లావ్యాప్తంగా పశుసంపద పెంచడమే ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ డైరెక్టర్ (ఏ హెచ్ ) ప్రేమ్చంద్ సిబ్బందికి సూచించారు బుధవారం స్థానిక పశువైద్యశాలలో నియోజకవర్గంలోని పశు వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాల ఉత్పత్తిని పెంచాలంటే ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న లింగ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు వేసవికాలంలో గడ్డి కొడుతున్న అధిగమించేందుకు రవి సీజన్లో 70 టన్నుల విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు పశువులకు ఇచ్చే వివిధ రకాల వ్యాక్సిన్ లను అంబులెన్స్ ద్వారా పరీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వము అనేక రకాలుగా బస్సు పెంపకం దారులకు రైతులతో పాటు రాయితీలతో గడ్డి పెంపకం గోకులం షెడ్లు పసుపు కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు రాబోయే రోజుల్లో దూడల ప్రదర్శన ప్రతి ఏరియా వెటర్ని ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో డాక్టరు ఉమామహేశ్వర్ రెడ్డి కె నాగేశ్వర్ రెడ్డి స్థానిక పసి వైద్యాధికారులు అమిరేషప్ప నవీన్ కుమార్ శిరీష గోపాల్ మిత్రులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో
## స్వచ్ఛ ఆంధ్ర అవగాహన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఘన వ్యర్థాల నిర్వహణ, హోమ్ కంపోస్టింగ్, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, వాడిన నీటి నిర్వహణపై ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల గురించి తెలియజేస్తూ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ మానజ్మెంట్ హౌస్ కంపోస్ట్ పై ప్రిన్సిపల్ సరిత అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంట్లో తడి చెత్తను వేరు చేసి కంపోస్ట్ చేస్తాం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తాం, వాడిన నీటిని శుద్ధి చేసి పునర్వినియోగం చేస్తాం. మన ఆంధ్రప్రదేశాన్ని స్వచ్ఛ, పర్యావరణం పరిరక్షణ కలిగిన రాష్ట్రంగా మారుస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ ఈ రాజశేఖర్, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఐ ఈ సి కోఆర్డినేటర్ వెంకటేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

















### నగరపాలక సంస్థ కమిషనర్‌కు
## ఘన స్వాగతం..

### పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా జస్వంత్ రావు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఉద్యోగులు సిబ్బంది నూతన కమిషనర్ జస్వంత్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.







## పోలీసు విధులకు దోహదపడే పోలీసు డైరీ ఆవిష్కరణ

### అనంతపురంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా విడుదల!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లాలో పోలీసు అధికారులకు, సిబ్బందికి నిత్య విధుల్లో ఉపయోగపడే పోలీసు డైరీని జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపొందించిన పోలీసు డైరీ--రెండువేల ఇరవై ఆరు ను బుధవారం స్థానిక పోలీసు సమావేశ మందిరంలో విడుదల చేశారు. ఈ డైరీలో పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రతిరోజూ అవసరమయ్యే కీలక సమాచారం సమగ్రంగా పొందుపరిచినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసుకు ఈ డైరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. పోలీసు శాఖ అవసరాలను దృష్టిలో పెట్టుకొని డైరీని రూపొందించిన పోలీసు అధికారుల సంఘాన్ని అభినందించారు. విధి నిర్వహణలో సమయపాలన, సమాచార సేకరణ, క్రమశిక్షణ పెంపొందించడంలో ఈ డైరీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీసు సిబ్బంది రోజువారీ పనిలో ఎదురయ్యే అవసరాలకు ఈ డైరీ దిశానిర్దేశకంగా ఉంటుందని అన్నారు. ఈ పోలీసు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో తాడిపత్రి సహాయ ఎస్పీ రోహిత్ కుమార్, శిక్షణలో ఉన్న ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్, డీఎస్పీలు శ్రీనివాసరావు, రవిబాబు, శ్రీనివాస్, మహబూబ్ బాషా, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు. పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేయడానికి ఇటువంటి ఉపయుక్త కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఉత్సాహం.. ఐక్యత.. క్రీడాస్ఫూర్తి"!

### విజయవంతంగా ముగిసిన అనంతపురం జిల్లా పోలీసు వార్షిక క్రీడా పోటీలు!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లాలో మూడు రోజుల పాటు పండుగ వాతావరణంలో నిర్వహించిన జిల్లా పోలీసు వార్షిక క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐజిపి డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి. జగదీష్ హాజరయ్యారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలు, పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. క్రీడల్లో కనబరిచిన ఐక్యత, పోటీ స్ఫూర్తిని విధుల్లోను కొనసాగించాలని వారు సూచించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఐజిపి పేర్కొన్నారు. నిత్యం ఒత్తిడితో కూడిన విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి క్రీడలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు వ్యాయామాన్ని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి సంవత్సరం పోలీసు శాఖలో క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోటీల్లో అన్ని జట్లు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరచడం సంతోషకరమని అన్నారు. క్రీడల్లో అలవడే క్రమశిక్షణ, టీమ్ వర్క్ విధుల్లో కూడా పాటిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. చిన్నా పెద్ద తేడాలు మరిచి స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనడం సిబ్బంది మధ్య సమన్వయాన్ని పెంచిందని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో టగ్ ఆఫ్ వార్ విభాగంలో జిల్లా ఎస్పీ జట్టు విజేతగా నిలిచింది. మొత్తం పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా సాయుధ రిజర్వ్ పోలీసు జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. మొదటి రెండు రోజుల్లో కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్, పరుగుపందెం, ఎత్తు దూకుడు, దూరం దూకుడు, షాట్ ఫుట్, డిస్కస్, జావెలిన్, బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించగా, ముగింపు రోజున టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పోటీలు జరిగాయి. ఈ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, శారీరక విద్యా బోధకులు, సిబ్బందిని ఐజిపి, ఎస్పీలు ప్రత్యేకంగా అభినందించారు. ముగింపు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తాడిపత్రి సహాయ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, శిక్షణలో ఉన్న ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, సాయుధ రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. క్రీడల ద్వారా పెరిగిన స్ఫూర్తి రానున్న రోజుల్లో పోలీసు విధుల్లో ప్రతిఫలించి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అధికారులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.